KADAMBARI

AN ADAPTATION IN TELUGU VERSE
FROM BANA'S ORIGINAL IN SANSKRIT

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No.

94.8271
NAG

A.G.

Dr. B. R. AMBEDKAR
OPEN UNIVERSITY
LIBRARY
HYDERABAD-500 033

AcuA103B104

KADAMBARI

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10631

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D. P. R. I.
Acc. No.
10631

For Favour of Review.

TEXT-BOOK FOR INTER

Andhra University	1944
Annamalai University	1945
University of Madras	1949

TEXT-BOOK FOR B. A.

Utkal University	1953
Andhra University	1959

First published	July 1941
Second edition	January 1944
Third edition	August 1947
Fourth edition	February 1959

V.R. NARLA D.P.L. Acc. No.

894.8271
NAG

2

To

SIR K. V. REDDI NAIDU

K.C.I.E., D.Litt.

3

A. NAGA GOPALA RAO
Padma Publications . Eluru

4

కాదంబరి

శ్రీ నాగగోపాలరావు

కృతులు

ఆరాధన

ముక్తావళి

నాగమణి

సమీక్ష

స్వీకృతులు

వసంతము

రసాంజలి

శుభమస్తు

6

కాదంబరి

అద్దేపల్లి నాగగోపాల రావు

8

నతి

శ్రీమన్మంజుతరామలాఖిలకలా సీమంతినీ దేవి, శో
భామాధుర్య రసస్వరూపిణి, హిమాంభస్సన్నిభాకార, తే
జోమాణిక్య విరాజమాన మకుటాస్తోకప్రభారాశి, వాక్
శ్యామాదివ్య పదారవిందయుగళిన్ ధ్యానింతు సశ్రాంతమున్

శ్రీ కమనీయ గానలహరీ ముహురుద్భవ తుంగభంగ సు
శ్రీకర శీకర ప్రకరసించిత ధాతృరసాత్మ, వాక్సుధా
లోకమనోజ్ఞ రాజ్ఞి, కవిలోక జనాశ్రిత దేవవాణి, రా
శీకృతభక్తి గొల్చి నుతిసేసెద తత్కరుణామృతార్థినై

"బాణోచ్ఛిష్ట మిదంజగ" త్తనుట సంభావించి, యవ్వాని గీ
ర్వాణానూనకృతి ప్రసూన మధుధారాగాంగవీచీ లస
ద్వీణామోహన గాన మెంచి ; సుకలాదీవ్యత్ప్రభా భానునిన్
బాణున్ కావ్యసతీమనః ప్రసవబాణఖ్యాతు శంసించెదన్

కాదంబరి

శ్రీ మనోహర మధురసుస్మేర రుచిర
వదనచంద్రుండు నిజకులవర్ధనుండు
దళితమాఢ్యము విదిశాభిధానపురము
పాలనముసేయు శూద్రక ప్రభువరుండు.

స్వర్ణపంజరమున చండాలదారిక
శుకకులేశుఁ దెచ్చి, శూద్రకేశు
కొలువుకూటమందు నిలిచి, రాజుకు మ్రొక్కి
వినయ మొప్ప నిట్లు విన్నవించె.

'విదితాఖిలశాస్త్రార్థ
మ్మిది, వైశంపాయనాఖ్య నెసగెడు శుక మి
య్యది, మీరు స్వీకరించిన
మదికిని మోదమ్ముఁ గూర్చు మనుజాధీశా!'

అని పలుకు నవసరమ్మున
జనపతిముఖుడై శుకమ్ము జయశబ్దంబుల్
వినయమ్ముమీరఁ బలికెను
తన దక్షిణచరణ మెత్తి ధరణీపతికిన్.

వింత యొకటి దాన 'విన కుతూహలమౌను
తావకీనమైన జీవచరిత,
మొదటినుండి మాకు తుదిదాక నెఱిగింపు'
మని వచించి యెండి జనవరుండు.

'నీకు దేశ మేది? నీపుట్టు వెచ్చోట?
కన్నవార లెవరు? కలిగె నెట్లు
లఖిలశాస్త్ర పరిచయం బది? పంజర
బంధితుండ వెట్లు? పలుకు' మనియె.

అన వైశంపాయను డి
ట్లను నా జననాథుతోడ సాదరవృత్తిన్
'తనరారును వింధ్యాటవి
మనుజేశ్వర! మధ్యదేశ మణిభూషణమై!

అం దగస్త్యమహాముని యాశ్రమంబు
గలదు; గౌతమీనది దానిఁ గలయఁజుట్టి
పారు, నద్దానికిని నాతిదూరమందు
వరలుచుండు నగాధ పంపాసరస్సు.

తత్సరోవర పశ్చిమతటము నందు
జీర్ణశాల్మలీవృక్షంబు సెలగుచుండు
దానిశాఖాగ్ర కోటరోదరము లందు
సుఖనివాసమ్ము సేయును శుకకులమ్ము.

అస్మదీయజనకు డర్ధాంగితో నిల్చె
నొక్క జీర్ణకోటరోదరమున;
వారికేకసుతుడ ప్రసవవేదనచేత
జనని జగతివీడి చనియె దివికి.

ఏకాకియైన తండ్రియు
లోకమ్మును జీవనమ్ము రోసియు, భరహా
శోకమ్ము మ్రింగుకొంచును
నాకై వసియించువాడు నవసి విధురుడై.

కాననమ్ముక్షోభగావించు కోలాహ
లమ్ము తోడ నొకదినమ్ము నందు
మృగయు లేగుదేసు వృత్తి గంటెమి, తదీ
యాభిముఖుల మగుచు నరిగి మింట.

శాల్మలీపాదపము నెక్కె శబరవృద్ధు
డొక్కరుం డవలీల మెల్లెక్కినట్లు
అపగతాసుల శుకశాబకాలి నెల్ల
వసుధ పై బడునట్లుగా విసరివైచె.

పక్షసంపుటమున రక్షించి నన్ను క
ర్తవ్యతావిమూఢతను భజించి
అట్టె నిలిచిపోయె నెట్టు కాలాడక
కొందలించి మనసు గురువరుండు.

కోటరముననుండి పాటవమ్మున లాగి
ప్రాణహీనుఁ జేసి పారనైచె
ధరణిపైన నాదు గురువరేణ్యుని, పాపి
యైన మృగయు డెంతకైనవాఁడు.

గురునిచరణసీమఁ జొరబాఱ మచ్చికో
ధరము వానితోడ ధరణిఁ బడితి
సావశేషజీవిఁ గావుట నస్మదీ
యాంగచయము చిదియనైన లేదు.

లబ్ధ జీవితాశ లావొకొలందియు
అతిపిపాస మనసు నలమటించె
అంత ననతిదూర మందున్న కొలనులో
స్నానమాడ వచ్చె హానిసుతుడు.

సదయుఁ డగుచు నన్ను జాబాలి తనయుండు
కొలని యొద్దఁ జేర్చి సలిలబిందు
వులను వ్రేలితోడ కొలదిఁగా గొని తెచ్చి
నా పిపాస దీర్చి నన్ను మనిచె.

అంతపైని నన్ను నాత్మ తపోవన
భూమి జేర్చి యొక్క సీమ నిల్పి
తండ్రి కాళ్ల కెరగి, తత్సమీపంబునఁ
గూరుచుండె మునికుమారవరాళి.

కించిదుపజాత కౌతూహ లాంచితుండు
సంయమీంద్రుండు మధురప్రశాంతదృష్టి
నన్ను గన్గొని 'యాత్మావినయఫలంబు
లనుభవైక విముక్తంబు' లని వచించె.

'దేవా! యీతని యవినయ
భావంబది యెట్టి? దెట్లు ప్రభవించె? పురా
జీవితమున నెవ్వండిత?
డావిధముం దెలియఁజెప్పు' డనగా మునులున్.

'త్రిజగతీలలామ మవంతి దేశమందు
వరలు నుజ్జయినీపురిఁ, బరిహృతప్ర
జాప్రపీడ తారాపీడ జనవిభుండు
నలనహుషదశరథసముం డెలమి నేలు.'

'ఆతని యమాత్య శేఖరు,
డాతత కార్యైకనిపుణతాహితమతి, వి
ఖ్యాతుడు, శుకనాసాభిధ
భూతలదేవుండు, పరమపూజ్యుం డలరున్.

‘ సకలాంతఃపురతరుణీ
నికరాగ్రణి యైన మానినీమణి పతిశీ
ల కలదు విలాసవతి లలి
తకలా సుచిరాభిలాషఁ దనరారు గదన్.

అవనిగలయట్టి భోగభాగ్యముల నెల్ల
నతిశయమ్ముగ రాజదంపతులు గనిరి
పుత్రగాత్రపరిష్వంగ భూరిసుఖము
నెఱుగకుండుట యొక్కటే కొఱతఁగాఁగ !

యౌవనంబతిక్రాంతంబు నొకొలంది
ధరణిపతి కనపత్యతా తాపభరము
బెరుగజొచ్చిన దెంతయు బెద్దదగుచు
లేబరమ కాదె బిడ్డలు లేని బ్రతుకు !

చనఁ గొంతకాల మాఁగతిఁ
గనుగొనఁ నొకరేయి తుదిని కలయందునఁ ద
జ్జనపతి తనసతి యానన
మునఁ జంద్రుఁడు జొచ్చురీతి ముదమెసలారన్.

క్ష్మాతలేశుఁడు లేచి, తత్‌క్షణము నంద
పిలువనంపించి శుకనాసు కల తెఱంగు
నెరుగ వచియింప నాలించి ధరణిసురుడు
సముపజాతహర్షుండునై “జనవరేణ్యా !

నీదు ప్రజలకోర్కె నేడుగా ఫలియించె
నేటి రేయి కలను నేను గంటి;
నవని సురుఁడు కమల మస్మదీయాంగనో
త్సంగ సీమ నునిచి చనినయట్లు.

'భావి శుభసూచకములు స్వప్నంబు లగుట
దేవర కమేయశుభము సంధిల్లగలదు'
అని వచింపఁగ శుకనాసుఁ డవనిపతికి
చిఱునగవు తేట మోమున చిందివెలసె.

కతిపయదివసమ్ములు చన
క్షితిపాలకసతియు దైవకృపఁ జేసియు, నం
చితరీతి గర్భవతియై
యతులిత మోదమ్ము గూర్చె నవనీపతికిన్.

నెలలు తొమ్మిది గడువ, రా నెలతమిన్న
పుణ్యదినమున శుభవేళ పుత్రుఁ బడసె
ఆఱునాళ్లకు శుకనాసు నతివకూడ
తనయునిం గాంచె నానంద మినుమడింప.

సాంద్రానందము చెలఁగఁగఁ
చంద్రాపీడుం డటంచు స్వప్నానుగతిన్
నందనునకుఁ బేరిడె రా
జేంద్రుండును దశమదివస మేతేరంగన్.

భూసురకులోచితంబగు
నాసరణియు మెరయునట్లు లాత్మజున కిడెన్
వైశంపాయన నామం
బా శుకనాసుండు హ్లాదితాత్ముం డగుచున్.

నందనుని మనసు క్రీడా
నందములం దగులకుండ నరపతి విద్యా
మందిరము పురికి వెలుపల
సుందరముగ గూర్చెఁ బ్రజలుఁ జూపర మెచ్చన్.

సకలవిద్యలెలమి సంపాదనముసేయ
తన కుమారు మంత్రితనయు తోడ
నప్పగించె మంచి యాచార్యులకు నొక్క
శుభదినంబు నందు క్షోణిపతియు.

అచిరకాలమందె యఖిలవిద్యావేది
యైనవాఁడు రాజసూనుఁ డల్లె
సచివతనయుఁ డయ్యె సర్వవిద్యావేత్త
చిత్తమన్యవృత్తి హాత్తకునికి.

అంత వలాహకుం డనెడు నట్టి బలాధికృతున్ సుతున్ ధరా
కాంతుడు తోడితేఁ బనుపఁగన్ జనియాతడు సూచి దివ్యసా
ధాంతరు రాకుమారునకు నంజలివట్టి, 'కుమారచంద్ర! వి
న్పింతును రేనియాన' యని ప్రీతివినీతులు దోప నిట్లనున్.

'నిండినది మా మనోరథ నిచయ మెల్ల
వివిధశాస్త్రార్థవేది వైతివి కుమార!
గురుల యనుమతిఁ గైకొని పురికి వచ్చి
పూర్ణిమాచంద్రు పోలిక మోదమిడుము!'

ఇది యయోనిజాశ్వ మింద్రాయుధాభిఖ్య
మురుపయోధి జీవనోత్థితంబు
పతికి పారసీకపాలక ప్రహితంబు
దీని బనిచె మిమ్ము జేర నృపతి.

ఆ తురంగమంబు నారోహణముసేసి
రాచనగరు జేరి రాజసుతుఁడు
కరము ప్రీతి మెరయ కైదండ గావించి
సచివతనయుతోడ సాగివచ్చి.

రాజకులంబుఁ జొచ్చి యనురక్తినిఁ దండ్రికి మ్రొక్కి యంత వి
భ్రాజితభక్తి తల్లికిని వందనముం బొనరించి పౌరకాం
తాజనమన్మథుండు శుకనాసుని గేహముసేరి నమ్రుడై
పూజ యొనర్చె మంత్రివరు, పుణ్యచరిత్ర మనోరమాసతిన్.

ఈ లీల నెల్ల వారల
కేలిక బిడ్డండు మ్రొక్కి యింద్రాయుధు పై
లోలాలకుండు యౌవన
శీలుఁడు నిజమందిరమ్ము జేరెన్ నెమ్మిన్.

కైలాస నామ కంచుకి
నీలాలక పత్రలేఖ నిశితాలోకన్
కౌలూత కన్యకామణి
బాలార్కుఁడు తోఁప నతని భవనమ్మునకున్.

తోడితెచ్చి రాకుమారక!
కడుపున నినుగన్నతల్లి గారాబముతోఁ
గడు ముద్దరాలి దీనిన్
విడువక నిత్యమ్ముఁ గూఁతువిధమునఁ బెంచెన్.

తారాపీడ నృపాలుఁడు
కోరిక మెయి దీని బంది గొని దిగ్విజయ
శ్రీరమ్యుఁ డాత్మనగరికి
నీ రామను దెచ్చి దేవి కిమ్ముగ నిచ్చెన్.

నీ తాంబూల కరంకవాహినిగ దీనిన్ పత్రలేఖాభిధన్
మాతృశ్రీ వచనానుసారముగ ప్రేమంబొప్ప బాలింపు; నీ
చేతఃప్రీతి యొనర్పజాలినది, సంసేవించు నీలేమ, సం
ప్రీతిన్, నీడయువోలె తోడయి ప్రవర్తించున్ కుమారాగ్రణీ!

అని ప్రబోధించి కంచుకి యరిగెనంత
నాటగోలెను రాజనందనవరేణ్యు
ఛాయవలె నెల్లవేళల బాయకుండఁ
బరమసంతోషమున గొల్చు పత్రలేఖ.

మంత్రపూతవారి మహనీయమంగళ
కలశమెత్తి స్వయముగాగ సుతుని
శుభతరాహమందు నభిషిక్తు గావించె
సంతసింప జనులు జనవిభుండు.

క్షితిపసూను డంత సింహాసనం బెక్కె
మేరుశృంగ మంబుజారి వోలె
తోరమగుచు మొరసె దుందుభిధ్వానంబు
వాని దిగ్జయప్రయాణశంసి.

ఆలకించి దాని నపగతాస్థానుడై
అధిపసుతుడు దిగ్జయాభిలాష
తూర్పుదిక్కునట్టి తురగాధిరోహియై
చనియె మంత్రితనయు డనుగమింప.

ఆది తూర్పుదిక్కు, నాపైని దక్షిణం,
బంత పశ్చిమాశ, నంత నుత్త
రాశలందు గల్గు నఖిలదేశంబుల
గెలిచి వెలసినాడు క్షితిపసుతుఁడు

వసుమతీశసుతుడు వర్షత్రయంబులో
క్షోణివలయ మెల్ల చుట్టివచ్చి
హేమకూటధామ సామీప్యకైలాస
శైలచరుల నెల్ల లీలఁ గెల్చె.

ఎల్లకై రాతజాతి తన్నెలమి గొల్వ
నాత్మసైన్యవిశ్రాంతికై యక్కుమారుఁ
డా సువర్ణపురంబున నక్కిరాత
వాసమున నిల్చె కతిపయవాసరములు.

అట వసించుచు నొక్కనాడశ్వ మెక్కి
వేటవేడుకఁ గానకు వెడలి కాంచె
శైలశిఖరావతీర్ణుల క్ష్మాతలేశ
సుతుడు కింనరమిథునమ్ము చూపుమేర.

వారలు రాజసూను డనివార్యకృతగ్రహణాభిలాషతోఁ
దూరము వెంబడించు సడి తోఁచి వరాచలతుంగశృంగమున్
జేర, నివృత్తదృష్టియయి చిన్నగవున్ పచరించి ఏటికీ
భూరి నిరర్థకంబు లగు పోకడలంచు దలంచి వెండియున్

పట్టుకొన్న వీరి వచ్చునదేమిటి ?
పట్టకున్న గలుగు చెట్టయేమి ?
మోహమూఢబుద్ధి మున్ను వచ్చినత్రోవ
చొప్పునరయ, నరుగు టిప్పుడెట్లు ?

దక్షిణాశబట్టి తరలిపోవుటతప్ప
కానరాదు వేరుగతి యొకండు
'ఆత్మకృతములైన యా దోషముల నెంత
లేసిరైన ననుభవింపవలయు'

అని మరల్చి హయము, నంశుమంతుడు నభో
మధ్యగామియైన మాడ్కిఁ గాంచి
చాల డస్సియున్న సైంధవంబును తాను
తమ పిపాస తొలగు దారిఁ గాంచ.

అనువు చింతించుచు నచ్చోటు నిచ్చోటు
మాటి మాటికి చూపు మరలఁ జూచి
పూర్వోత్తరంబగు భూభాగమునయందు
ఖండితతరుమధ్య మండలమున

అతిమనోహర మదృష్టాంత మచ్ఛోదనా
మక సరోవరరాజ మొకటి యరసి
దానిదా దక్షిణతటము నాసాదించి
వ్యపగత పల్యాణ హయము నంత

గొలనులో దింపి సంపీతసలిలఁ జేసి
ఒడలు దడియార డగ్గఱనున్న యట్టి
చెట్టుకొమ్మకు గట్టె నా క్షితిపసుతుడు
ధావనశ్రాంత దేహ మింద్రాయుధంబు.

చేయిదోయి గడిగి చేకొని జలమయా
హారమింత, వెలికి నరుగుదేరి
విశ్రమించి యుండ వినవచ్చె నుత్తర
తీరమందు నుండి చారుగీతి!

అనుపమవీణాతంత్రీ
స్వనమిశ్రిత మధురకంఠసంజాతరవం
బనిమిష గానసుధామృత
మును గుత్తుకబంటి గ్రోలి ముదితాత్ముఁడునై.

అధిపసుతుండు పశ్చిమపుటాశఁ జనంజన కొంతదవ్వు త
న్మధురరవంబు డగ్గరె, క్రమంబుగ నింకొకకొంత యేగి, చం
ద్రధరు విశాలనిర్జన పురాయతనంబునుజూచి, లోనికిఁ
పదపడిపోయి కాంచెభగవంతుఁ జతుర్ముఖుఁ ద్ర్యంబకేశ్వరుఁ

మహనీయహిమపూర మంజులాత్మశరీర
రేఖాప్రకాశ పూర్ణేందువదన
త్ర్యంబకేశ్వర దేవతర్పణానంత స
ద్బ్రహ్మాసనాసీన బ్రహ్మసూత్ర

ఆనందపారవశ్యాస్ఫాలితానల్ప
తంత్రీస్వనోద్యదుదారచరిత
నిర్జితాహంకార నిర్మమ ప్రతిపన్న
పాశుపతవ్రత భవ్యశీల

పూర్తియొనరించి సంగీతమును, ప్రదక్షి
ణమును గావించి, శివుని వందనముఁ జేసి,
పూన మూనిన ప్రాయంపుచాన గనియె
నధిక విస్మితచిత్తుఁ డయ్యధిపసుతుఁడు.

"స్వాగతం బతిథికి, మహాభాగ ! ఈ ప్ర
దేశమున కెట్లు మీరరుదెంచినారు ?
ఎట్టులో మీర లిటు జేరి రింక లెండు
అస్మదీయాతిథేయమ్ము లందుకొండు ! "

అతిమధురమ్ముగా నటుల నాయమ పిల్వగ వెంటనేగి, తా
నతిథిసపర్యలఁ బడసి, యాశ్రమసీమ సుఖోపవిష్టుఁడౌ
క్షితిపకుమారు డా నడిగె ఖేచరకామిని యైన యా కృపా
వతి వినిపింపగా నతని వార్తల నెల్లను మూలముట్టుగఁ.

అనిన దిగ్జయమ్ము నారంభమును జేసి
స్వీయచరిత మెల్ల చెప్పి, ఆమె
సలిపి భోజనమ్ము, సంధ్యోచితాచార
ములను దీర్చి, యొక్కశిలనుఁ జేర

అవనిప్రజకు సహజమైనట్టి లఘుబుద్ధి
నన్ను వేగిరింప నిన్ను నొక్క
ప్రశ్న వైచువాడ భగవతీ ! సంప్రీతి
నోపి నాదు శంక వాపవలయు.

నీ వయస్సదేడ ? లావణ్యమది యేడ ?
నీ స్వరూప మేడ ? నీవు నేడ ?
ఏలగొంటి భగవతీ ! యోగినీత్వంబు
ప్రాయమందు శైవవ్రత మిదేల ?

అనిన విని యామె రాజనందనున కనియె
భారతోర్వికి నుత్తరవసుధ యందు
కింపురుష నామవర్షము సొంపుమీరు
హేమకూట నగంబు తత్సీమ వెలయు.

అందు గంధర్వపతి హంసు డలరుచుండు
నప్సరోఽంగన గౌరి బెండ్లాడె నతఁడు
తన్మహాత్ముల కేకైక తనయ నగుచు
శోకమూలక మైతి నస్తోక సరణి.

పాలపొంగులు వోలు యౌవనపు మిసిమి
హారి నీహార వారి పూరాతి ధవళ
దేహమున దోచె నా జగదేకధన్వి
యేలుకొనసాగె చిత్తమ్ము నిచ్చకొలది.

చనియు నొక్కనాడు జననితో నచ్ఛోద
సరసి జలము లందు స్నానమాడ
అతి మనోజ్ఞమైన యా సరోవర తీర
తలము లందు నెలమి చెలియ గలిసి.

ఇమ్ముగ నిందునందు చరియించుచు నుండెడువేళ నొక్కచో
కమ్మనిపూవు తావియది గ్రమ్ముకొనెన్ మము, 'నీప్రసూనగం
ధ మ్మవురా! యనన్య' మని దాని దెసంజని గంటి నాతిదూ
రమ్మున సంయమీంద్రసుతు రమ్యతరాకృతి దివ్యదీధితున్.

తనకు దగినరూపు దనయంత ప్రాయంబు
గలుగువాని తపసికులము వాని
అనుగమించి స్నానమాచరింపగ నేగు
నతని జూచినంత యవశ నైతి!

వాని కర్ణావతంసమై వరలునట్టి
కుసుమమంజరి జూచి మూర్గుబులుకొన్న
క్రొన్ననల తావి పీనిదేయన్న తలపు
లందు దవిలియు మదియున్న యవసరమున.

భువనైకధన్వి, చేతో
భవుండు, రూపైక పక్షపాతి, విరాజ
న్నవనవయౌవన సులభుడు
భవారి నను జేసివైచె పరవశురాల్గా.

వాతాహతి దీపిక వలె
చేతం బతిచపలవృత్తి చేకొనియె మనో
జాతుని చాతుర్యం బది
యా తపసికి మ్రొక్కవేళ నలసితి మిగుల్గా.

ఏ మునిలోకచంద్రసుతుడీతడు ? పేరదియేమి ? మంజులం
బౌ మహనీయ కర్ణమునయందు విరాజిలు పుష్పమంజరీ
నామ మదేమి ? యంచు మునినందనమిత్రుని తత్సమీపపుర్
సీమకు జేరి, వందనము సేసి, ప్రియమ్మున పృచ్ఛజేసినర్.

తపసిసూనుఁ డంత దరహాస మొసరించి
పలికె నిట్లు తేనె లొలుకునట్లు
దివ్యలోకవాసి త్రిభువన సౌందర్య
మూర్తి శ్వేతకేతు ముని కలండు.

గగనగంగ యందు దిగువేళ నన్నుని
రేనిఁ జూచె పుండరీకనిలయ
సాగరేశుతనయ. సద్యోభిజాతుండు
పుండరీక నామ పుణ్యుఁడితడు.

పారిజాత మధుర వనజమంజరి యద్ది
నే కపింజలుండ, స్నేహితుండ
నని వచించువేళ మునినందనుండు "గృహ్యా
తామియ"న్నటంచుఁ బ్రేమమీర.

శ్రవణసీమ దాని సవరించు నావేళ
హస్తగళితమైన యక్షమాల
మునిసుతుండు గనడు, భూతల ప్రాప్తంబు
గాకమున్న దాని స్వీకరించి.

మామకీన కంఠసీమ యందున దాల్చి
పరమహర్ష జలధిఁ బరగువేళ
"భర్తృదారికా! భవజ్జనయిత్రి స్నా
నంబు జేసె, రమ్ము స్నానమాడి"

అను పిలుపొందు వచ్చిన రయంబున నంబువులందు జొచ్చి, మ
జ్జనవిధి దీర్చి, మజ్జనని సాయముగా వినువీథి నింటికిన్
జనుచు మునీంద్రనందనుని చారుమనోహరమూర్తి యందు హ
త్తిన మదిఁ జింత జేసితిని తీరనికోర్కెఁ దదీయగాథలన్.

రవియు బొంకపుఁ గుంకుమరంగుఁ దాల్ప
వీకమై వచ్చి యప్పుండరీకసఖుడు
"రాజపుత్రిక! పలుకాడరాదు నోరు
సిగ్గుచే గ్రమ్మి యింకేమి చెప్పవాడ.

నీ మనోజ్ఞత గన్న యా నిముసమందె
భవదధీనుండు సూవె మత్ప్రాణసఖుడు
విరహబాధాతివివశుడై వెలది! నేడు
బ్రతుకుటాశాంచలమ్ములఁ బ్రాకులాడు.

సతతాతి గర్హితం బగు
కృతినైనం దా మొనర్చి క్షితి సాధుజనుల్
బ్రతికింత్రు సుహృజ్జనముల
నతనువికారాత్మ బ్రోవ నతివా! తగవే!"

వినయము మీర నట్లని కపింజలుడున్ జనునంతలోననే
దినమణి పశ్చిమాంబునిధితీరమునందున గ్రుంకె, వెంటనే
మునితనయాశ్రమంబునకుఁ బోవ, సరోవరపశ్చిమంపు ది
క్కునఁ జనుదెంచు కొండొకనికూయి వినంబడె కొంతదవ్వులన్.

"తరలికా! యేమిటే?" యంచు నరిగికొంత
"హా! హతోఽస్మి, హా! దగ్ధోఽస్మి!" యనుచు వెక్కు-
గతుల విలపించు మునిచెలికాని కంఠ
రవము వింటిని బహుళ సంభ్రమము దోప.

అలఁదురు నక్క-పింజలు రయంబున డాయఁగబోవునప్డు, తొట్రిలె పదముల్ గడుంగడు శరీరము డస్సె నెటో గమించి, యవ్వలతికి జేరి యప్పటికి బ్రాణమువాసిన పుండరీకుఁ గాఁగిలిఁగొని కంఠమందు కడుఖేదిలు నెయ్యుని గంటి నక్క-టా!

అరసి గ్రహాగృహీత యైనట్టి చందాన
"అమ్మరో!" యటంచు నడలియడలి
మరణనిశ్చయమునఁ 'దరలికా! రచియింపు
చిదుక లిన్ని దెచ్చి చిత' మటన్న.

వ్యోమపథావతీర్ణుఁడు సితోత్పలగాత్రుడు మత్సమీపపున్ సీమకు చంద్రమండల వినిర్గతుడై యరుదేరి, 'శ్వేతగాత్రా! మరలింపు నీ తలపు ప్రాణమునిల్పు, పునస్సమాగమంబీ మునుసూనుతోడ లభియించు' నటంచు వచించు చాతడున్.

ఉపరతాయువౌచు నుర్విపై బడియున్న
ముని కుమారచంద్రు తనువు తనదు
బాహుయుగళి నెత్తి పరువిడి మింటిపై
సాగిపోయె వ్యోమచారి యంత!

వినిభయవిస్మయాత్మతఁ 'గపింజల ! యేమిది ?' యన్న సంభ్రమం
బున నతఁడున్ 'ఖలా! ప్రియతమున్ గొనిపోయెద వేఁడ?' కంచు తా
ననుసరణమ్ము జేయుచు వియచ్చరు నంబరవీథిఁ బార, న
త్యనుపమకాంక్ష వాని పునరాగమనంబు బ్రతీక్షఁ జేసెదన్ !

తూరుపుకొండపై నినుఁడు తోఁపక లేచి, సరోవరమ్మునన్
జేరి, జలావగాహనముసేసి, కమండలువున్ గ్రహించి స్వీ
కారముసేసి వల్కలము; కాదని బంధుల, రోసి మత్సఖీ
వారము, నక్షమాల గొని; వాసమొనర్తు నిటన్ తపోమతిన్.

"కడు దురపిల్లుదున్ తరలికాసహితంబుగ నిందు, నెన్న డ
య్యుడుపతి మాటనిక్కమగునో" యని పల్కెడు వేళ కంఠమున్
విడివడి యా లతాంగియును పెద్దయెలుంగున నేడ్చె, నక్కటా!
కడ యెఱుగంగరాని మమకార వియోగభరమ్మదెట్టిదో !

ఆ రమణీలలామ వినయాతిశయమ్మును, శీలసంపదా
కార మనోహరత్వములు, గమ్మని పల్కులు, ధర్మదీక్షయున్
కారుణికత్వబుద్ధి, మృదుగానము, నిర్విషయైకవృత్తియున్
సారెకు మెచ్చి గౌరవము చాలగ హెచ్చి నృపాలసూనుడున్.

అనునయశీతలమ్ము లగునట్టి వచస్సుల బల్కి, రాజనం
డనుఁడు గ్రహించి యంజలిపుటంబున నిర్ఝరవారి, ఖేచరాం
గన వదనేందుబింబమును క్షాళితమున్ బొనరింపజేసియున్
'కనుపడ దియ్యెడన్ తరలికాసఖి యెందులబోయె' నంచనన్.

గంధర్వేశ్వరుఁడైన చిత్రరథుఁడుఁ కాదంబరీ కన్యకఁ
సౌందర్యాతిశయప్రభాఖని, సుధాసౌజన్యవారాశి, నా
నందంబొప్పగ గాంచిమించె మదిరా నామాప్సరోభామినీ
సౌందర్యాపగ నోలలాడి రతిరాట్ శాస్త్రార్థ సంవేదియై.

కాదంబరీకన్య కడుగూర్చు నెచ్చెలి
హృదయంబు లొక్కటై యెసఁగు మాకు
తరుణి నా దీనవృత్తాంతంబు నాలించి
యతిదుఃఖితాత్మయై ప్రతిన సేసె

'ఈ మహాశ్వేత తా నెందాక శోకించు
నుద్వాహ మందాక నొల్ల' ననియె
కర్ణపరంపరాగతమైన యావార్త
చిత్రరథస్వామి చెవిని బడియె

అరుగ కొన్నాళ్లు జవ్వన మతివ మేన
రమణమై దోప గంధర్వరాజు జూచి
మంతనము సేసి యంత నమ్మదిర తోడ
గంచుకిని బంచె నా రాకఁ గాంక్ష జేసి.

అరుదెంచి కంచుకి దరిసించి నన్నంత
గురుల వాక్యముల నీ సరణి వినిచె
"కాదంబరీ సఖీ కాండంబునం దగ్ర
గణ్యురాలవు గదా పుణ్యశీల!

అది సముపారూఢయౌవన నే డయ్యె
నిచ్ఛగింపదు పెండ్లి నిప్పుడాడ
హే మహాశ్వేత! నీ విచ్చోటి కరుదెంచి
మరలింపవలయు నూ తరుణి మనసు"

అనుట నాలించి తరలికఁ బనిచియుంటి
చెలికి కాదంబరికి నిట్లు చెప్పుమనుచు
"నేను బ్రతుకుట నీ కిష్టమేని సకియ!
గురుల మాటల వెంబడి జరుగుమింక"

ఉదయగిరి బ్రాక రవియు, గేయూరకుండు
దరలికాయుక్తి గంధర్వదారకుండు
నాశ్రమంబున కేతెంచె నంత వినిచె
తరలికాసఖు సందేశహరణచరిత.

"కని వచించినాను కాదంబరీదేవి
కీవు చెప్పినట్టి దెల్ల ఆమె
వినియు వీని తనదు వృత్తాంత మెఱిఁగింపఁ
బంపె ననినఁ బలికెఁ బాలకుండు.

"తరలిక పల్కు మాటలవిధం బతిచిత్రము నూవె నెచ్చెలీ!
గురువచనానురోధమొకొ? కోపమొ? చిత్తపరీక్షణార్థమో?
ఎఱిఁగెద నంజలించెద గ్రహించెద తావకపాదపద్మముల్
కరుణ వహింపు మీ తలపుల్ గల్గైన దలంపబోకుమీ!"

అనిన కాదంబరీవాక్కు లాలకించి
సుచిర మాలోచనము సేసి "చూడవచ్చి
యాచరించెదగాక నే నర్హరీతి"
ననుచు నమ్మహాశ్వేతయుం బనిచె వాని.

"రమణీయమైనది రాజపుత్రక! హేమ
కూటంబు ఖేచరకులగృహంబు
చిత్రరథ పురంబు చిత్రంబు, పేశల
హృదయులు గంధర్వ పృథివిజనులు

ఔదార్యపూర్ణ మహానుభావయు జూవె
కాదంబరీ కన్యకాలలామ
అరుదేరి నాతోడ నరసి కాదంబరి
మరునాడు రావచ్చు తిరిగి యిటకు"

అని మహాశ్వేత వచియింప, నధిపసుతుడు
"భగవతీ! దర్శనంబాది భవదధీను
డీని నిక నియోగింపు నీ వేడ్కకొలది"
అని వచించి ప్రయాణించె నామె వెంట.

అంతట హేమకూట నగరాగతుడౌచు, కుమారికా పురా
భ్యంతరసీమ జొచ్చి "ఎవరాతడు? పే రది యేమియా? వయ
స్సెంత? మరిందు రాబనియునేమిటి?" యంచు ప్రియోపజీవి ప్ర
శ్నాంతరముల్ బొనర్చునొకచాన సుధానన గాంచె నయ్యెడన్.

అమలాకారము గొన్న సుందరత ప్రోవై తోచు కాదంబరీ
ప్రమదా స్మేరసితాననేందు గని చంద్రాపీడ చిత్తార్ణవం
బమితోల్లాస తరంగలాస్యరచనా వ్యాసక్తమై పొంగె న
య్యమృతాంశుప్రభుదర్శనంబునను క్షీరాంభోధిచందంబునన్.

'భూరమణీశనందనుడు పుష్పశరుం డగు వీడుజుమ్మి కే
యూరక వర్ణితుం' డనుచు నువ్విళులూరుచు బెక్కుమారు లా
వారిజగంధి చిత్రరథపార్థివకన్యక వానిఁ జూచుచో
కైరవగౌర హాసమృదుకాంతులు దోచె తదాననంబునన్.

కదలివచ్చికొంత కాదంబరియు స్నేహ
లీల గళము గౌఁగలించుకొనిన
శీతలాతిమధురచిత్త మహాశ్వేత
చెలికి ప్రీతిమెరయ బలికె నిట్లు.

లలనా! భారతవర్ష భూస్థలిని తారాపీడ రాజేంద్రుడున్
గల డాతండట గాంచె నందనుని చంద్రాపీడు, నాతండు ది
గ్వలయ శ్రీవిజయప్రసంగవశుఁడై వాసించి తా జేరె నిం
దులకున్ మాయెడ హేతుహీనమగు బంధుత్వమ్ముసంధిల్లెపో!

నాయందు వోలె నిమ్మహ
నీయుని యెడ గౌరవమ్ము నెయ్యమలర ల
జ్జాయుతవు గాక మెలగుము
శ్రీయుతబంధుత్వసరణి చెలియా!' యనినన్.

తరుణిసవిభ్రమంబుగను తన్మనుజేశ్వరసూను మ్రొక్కి, క
ప్పూరపువిడెమ్ము దా నొసగె ముమ్మొదటన్ కరకంకణక్వణం
బుగతరమై చెలంగ, త్రపయున్ మొలకెత్తగ మోమునం దనం
తరమున హంసపుత్రికకు దమ్ముల మిచ్చె లతాంగి నెమ్మిమై.

అంతట నొక్క కంచుకియు నాగతుడై 'తోడితేరబంచె నో
యింతి! నినుంగనుంగొనెడు నిచ్చమెయిన్ మదిరాలతాంగి, తత్
కాంతుఁ' డటన్న పల్కువిని గౌరితనూభవ పోయె తత్‌క్షణం
బంతిపురంబు వీడియును నచ్చోటుకున్ గురులాన చొప్పునన్.

క్రీడాపర్వతరత్నమందిరము నా కేయూరకాఖ్యుండు ముం
దోడై మార్గముసూప జేరి, నృపపుత్రుండింత విశ్రాంతుడై
చూడంగోరిక పుట్టి యా యుపవనక్షోణీతలం బెల్లనుం
గ్రీడాపర్వతశృంగ మెక్కె వెసఁ నక్షీణప్రమోదాత్ముడై.

కడుగారింప దొడంగ నంగజుడు తత్కాదంబరీ కన్యయున్
నడి సౌధోపరిభాగ మెక్కెనగ చంద్రాపీడు నీక్షించి, య
య్యెడయుండా మెను జూచినవ్వె, నిటులన్యోన్యేక్షణాసక్తులై
తడవుం గావు రెఱుంగ నేరరు మనస్తత్త్వంబు లజ్ఞాతముల్.

ఆ తరుణంబునన్ 'జలరుహానన! వచ్చెను వచ్చె నమ్మహా
శ్వేత' యటన్న దర్శకుని పిల్పరు దేరిన లేచిపోయె నా
భీతమృగాక్షి, యంత క్షితిభృన్మణిసూనుడు డిగ్గె శృంగమున్
చేతము లొండొకళ్లకు వశీకృతముల్ ప్రణయైకభూములున్ !

స్నానవిధిని దీర్చి సర్వాభిమతదైవ
తార్చనంబు సల్పి, అధిపసుతుడు
చిరమనోజ్ఞమైన మరకతోపలవేది
సముపవిష్టుడైన సమయమందు

సుందర సుందరప్రచుర శోభనమూర్తి ననల్పకన్యకా
బృంద పరీతయైన మదలేఖను చిత్రరథాత్మజా సఖిన్
చందన చర్చితాంగ గురు సౌరభ మందమరాళయాన నా
నందము మీరగాంచె నరనాథకుమారుడు కొంత దవ్వులన్.

వారిరుహాక్షి యా సరణి వచ్చెడు నద్దనుగమ్యమానయై
హారిదుకూలముల్ గొనుచు నామెకు మార్గము సూపుచుండె గే
యూరక దారకుండు, చెలియొక్కతె పూనె సముద్గకంబు, ము
ద్రారతి మాలతీకుసుమదామము బూనె తమాలికాఖ్యయున్.

తరలికాలతాంగి ధవళాంశుకాచ్ఛాది
తంబు పటలకంబు దాల్చి వచ్చె
అధికకాంతులీను నంతర్హితంబయ్యు
నందు గలుగు శేషహార మదియు.

ఎదురేగి తోడితెచ్చెను
మదలేఖను భూపసుతుడు మరకత శిలపై
నదివిశ్రమించి యించుక
పదపడి సత్వరము లేచి స్వయముగ నపుడున్

చందన మలందె నరపతి
నందనునకు కంకణక్వణంబులు మొరయన్
సుందర వసనాలంకృతు
బొందుగ గావించి వైచె బూదండ లొగిన్

గంధర్వాంగన వెండియు
బంధురతర తారహారభాసుర వక్ష
స్సుందరుని, విస్మయానం
దాందోళిత చిత్తు జేసె నవనీశసుతున్

మదలేఖయు గాదంబరి
బదియున్ బదిగా వచించె బహుతర కాల
మ్మది విని రాసుతు డెంతయు
మదిమెచ్చెను దాని వెన్క మగువయు చనియెన్

క్రమముగ నస్తమించె రవి, క్రమ్మికొనెం దమ మెల్ల తావులన్
విమలదుకూలపంక్తి పరపించిన గ్రావవితర్దిశయ్య, భూ
రమణకుమారుడున్ గడపె రాత్రియదెల్ల క్షణమ్ము పోలికన్
అమృతరసార్ద్రి భావకలశార్ణవవీచుల దేల డెందమున్!

సితకాంతి దోప దిక్కుల
కృతసంధ్యావందనుండు క్షితిభృత్తనయుం
డతిలోక సుందరాంగిని
స్మితమంజుతరాస్య జూడ చేరెన్ నగరున్

అతిదుఃఖ దుఃఖవతియై
యతివయు రేయెల్ల గడపి యరుణోదయమం
"దతిసత్వరముగ నరుగుము
పతి తోడితె" మ్మంచు నన్ను బంచె కుమారా!

సచివపుత్రు బిల్చి సైన్య మప్పనజేసి
పత్రలేఖ తోడ బయలుదేరి
నృపకుమారు డంత హేమకూటంబున
కరుగుదెంచి యంతిపురము సొచ్చి

మదనచాప మట్లు మన్మథారోపిత
గుణమనోజ్ఞ యైన కుసుమగాత్ర
శ్రీ వసంత మట్లు శిశిరహారిణి యైన
చిత్రరథతనూజ చేరి చూచె.

"ఈ లలితాంగి ఈ ప్రభున కింపుదలిర్పగ సేవసేయు తాం
బూలకరంకవాహిని, ప్రభుండును ప్రీతిగలండు దీన, భృం
గాలక పత్రలేఖ యనగా జెలువొందు" నటంచు సేవకుం
డోలి వచించి యామె నసితోత్పలనేత్రను జూపె దేవికిన్.

'రా! ర'మ్మని కాదంబరి
యా రమణిని జేరజీరి సాదరవృత్తిన్
తోరంపుప్రేమ తోణికెస
లారగ గూర్చుండజేసె నంతికమందున్.

అతిచతురం బధికప్రియ
మతిమధుర కథానులాప మంతఃపురిలో
క్షితిభృత్సుతుడును గౌరీ
సుతయును గావించి రెలమి శ్రుతిహితఫణితిన్.

తరుణీమందిర మంత వీడి వడి స్కంధావారమున్ జేరగా
తురగారోహణ సేయునప్పు డటకున్ దోతెంచి కేయూరకుం
డరుసున్ మ్రొక్కిడి పత్రలేఖ నెలమిన్ వ్యావర్తితం జేయ సుం
దరి కాదంబరి కోరునన్న విని యాతం డియ్యకోల్తెల్పియున్.

వేలము జేరి నైశము ప్రవేశము సేయుచు జూచె నంతలో
నేలిక వద్దనుండి తనయిక్కకు వచ్చిన పత్రహారి భూ
పాలసుతుండు, వాడు నతిభక్తిని మ్రొక్కిడి రెండుగమ్మలా
యేలికబిడ్డ కిచ్చిన గ్రహించి పఠించెను తత్తరమ్మునన్.

"స్వస్తి! కుమారచంద్ర! గుణసాగర! భాసురసంపదాకరా!
స్వస్తి! సమస్తభూరమణ వందితదివ్యపదారవిందుడున్
న్యస్తమహేశ్వరవ్రతు డహార్యమహోజ్జయినీశ్వరుండు లో
కస్తవనీయు నాత్మసుతు గారవమొప్ప శిరమ్ము మూర్కొనున్.

జనులెల్లవారు కుశలురు
కనుగొని నిన్నిందు పెద్దకాలం బరిగెన్
నను గన్నతండ్రి నినుగన
మన మత్యుత్కంఠ దవిలి మసలుం గుమారా!

అంతిపురమువార లాదేవితో పాటు
గ్లాని జెందినారు గాన లేఖ
విప్పిజూచుకొన్న వెంటనే పయనమ్ము
సేయుమన్న జాగుసేయకన్న.

‘తండ్రి యెట్లు చెప్పె దగసేయు మారీతి’
నని వచించె సచివు డనుపు లేఖ
నిజపురమ్ము జేర నృపసూను డశ్వాధి
రోహియైన యంత మ్రోగె భేరి!

మేదినీశసుతుఁడు మేఘనాథు వలాహ
కాత్మజాతు పిలిచి యానతిచ్చె
“పత్రలేఖ తోడ వచ్చును కేయూర
కాఖ్యు డీవు నిలువు మంతదనుక”

పడతిని వాడు దెచ్చినను పట్టణ మీవును దానిఁ దెమ్మటం
చోడయుడు బల్కె, మంత్రితనయుం దనసేనల మెల్లమెల్లగా
దోడుకొనివచ్చునట్టిపనితో నియమించి, గమించి, చేరె కా
అడవి నొకండు, దాటియది క్రమ్మర మాపటిసందెజామునన్

రుచిరము రక్తచందనతరూపరిబద్ధము వాతధూతమున్
రచితనభఃస్థలం బురుతరం బగు రక్తపతాకమున్ ప్రసి
ద్ధచరితునిన్ జరద్ద్రవిడధార్మికు నొక్కని చండికాలయ
ప్రచురనివాసి గాంచెను, భవానిని మ్రొక్కెను రాజసూనుడున్

తరణియు నస్తమింపగనె తజ్జననాయకసూను డచ్చటన్
పరిజనకల్పితంబయిన పాన్పుపయిన్ శయనించి లేచి తా
నరుణశుభోదయంబున మహత్తరసీమలదాటి, కొన్ని నా
ళ్లరిగిన జేరె నుజ్జయిని నందఱిడెందము లుల్లసిల్లగన్ !

కతిపయదివసమ్ములు సన
నతనాభిన్ దెచ్చె మేఘనాథుడు క్షితిభృ
త్సుతుసభకు పత్రలేఖయు
పతి మ్రొక్కిన నతడు దాని పరిరంభించెన్.

అంత నంతికమ్మునందు నయ్యింతిని
గూరుచుండజేసె గూర్మిదనర
పృచ్ఛజేసె నిట్లు నృపతనూజాతుండు
డెందమందు వలపు సందడింప.

'మదలేఖయు, మదిరాసుత
సుదతీ! గౌరీకుమారి సుఖులౌదురటే ?
ముదితలె తమాలికాదులు ?
ముదితా! కేయూరకుండు ముదితుఁడె? యనినన్.

' దేవ! కాదంబరీదేవి మిమ్ముల బ్రీతి
ససఖీజనమ్ముగా సతము గొల్చు
అంతిపురమువీడి యరుదేర దేవర
దేవి నా మోమున దృష్టి నిల్పి

వేడినిట్టూర్పులు విడిచి దేవేరియు
పత్రలేఖా! యంచు పలుకరించి
తల్లియు దండ్రియు నెల్ల సఖీజనం
బీవె సుమ్మా నాకు నింకయనుచు

వల్లభుని ప్రీతి నీయందు వరలు కతన
సమ్మహాశ్వేత మదలేఖ లందునైన
నీదు దర్శనమాదిగా నాదు ప్రేమ
పాదుకొనబోదు నామాట కాదు కల్ల!

నీకు గాకున్న నేరికే నిర్వచింతు
ఆత్మవేదనాభారమ్ము సతివ! యింక!
అతికులీనను కన్యకోచితము గాని
చాపలము నన్ను పరవశస్వాంత జేసె!

తండ్రి సంకల్పమునకుగా తడయలేదు
తల్లి యొప్పిదమైన సంధిల్లలేదు
నాచుకొన్నాడు చంద్రుండు నా యెడంద
అతుల గురుగర్హణీయ నే నైతి నకట!

అని పలికి మౌన మూనిన
'వనితా! తగ దూరడిల్లు వగజెందకుమా
నినువంటిదాని డెందము
చన దిటు శోకింప, తెత్తు చంద్రాపీడ!

అనిన 'బ్రతుకు నాస యావంతయును లేదు
నిన్ను జూచి తనువు నిల్పుకొందు
నీవు పల్కినదియె నీ నిశ్చయంబేని
అట్టి రీతి సేయు' మనియె దేవి.

ఆపన్నవత్సలత కను
రూపమ్మగు కార్యమగునె? ప్రోపన దగునే!
ఈ పగిది దేవి నేర్పుట
స్వాపాంతము సేరనీక సొలయుట దేవా!

అని వినుచు సనిర్వేదము
సనయమ్మును సానురాగ సాభ్యర్థనమున్
ఘనతర విరహాలాపము
ననఘాత్ముఁడు చిత్తగించి వ్యాకులపడియెన్

కతిపయ దివసమ్ములు సన
క్షితిభృత్సుతుఁ జూడవచ్చి కేయూరకుఁడున్
'పతి! నేను మేఘనాధున
కతివను దోడి తెచ్చి యిచ్చి యరిగిన మగుడన్

దేవరవార లాత్మగుకు దేశము వోయిరటంచు దెల్పినన్
దేవికి హంసుప్రతికయు దీనముఖమ్మున నిశ్వసించి, యెం
తే వగ 'ఇంతియే' యనుచు నేగె తదాశ్రమసీమకున్, సదా
దేవి త్వదర్థవేదనలఁ దేపకు గుండు నెడందయం' దనన్

'కలతపడంగ నేమిటికి కంజదళాక్షికి మేనఁ బ్రాణముల్
నిలుచుగదా మదర్థమయి, నెచ్చెలి జీవము నిల్పుకోస మ
వ్వలతికిఁ జేరువార మిక వారిజలోచన పత్రలేఖ ముం
గల గొనిపొమ్ము ప్రత్యయముకై వెనువెంటనె నేను వచ్చెదన్.

పరివారము దశపురమున
కరుదెంచిన కింవదంతి యది వినబడె, డ
గ్గరె వైశంపాయనుఁడును
పరమమ్మగు నీదు కాంక్ష ఫలవంత మగున్'

అని వారి ననిచి పిమ్మట
మనుజేశ్వర నందనుండు మరలిన యంతన్
'తనయా! వైశంపాయను
చని తోడితె'మ్మంచుఁ బల్కె సచివాగ్రణియున్.

తత్క్షణంబునంద దశపురమ్మును గూర్చి
యోజనత్రయమ్ము నోలి గడచి
శూన్యదృష్టు లైన సైన్యమారసి ధరా
ధీశతనయుఁ డిట్లు పృచ్ఛజేసె.

'సచివతనయు డెందు సంచరించెడివాఁడు?
కారణం బదేమి కానరాడు?'
అనిన దీనవదను లగుచు "దేవరచన్న
మరు దినాన భేరి మొరసి నంత.

'అచ్ఛోదకాసార మతిపుణ్యాదం బంచు
నిఖలపురాణముల్ నిర్వచించు
కావున స్నానంబు గావించి సరసియం
దరుగువారము మహేశ్వరుని గొలిచి'

అనిచెప్పి యాతండు చని పాదచారియై
అచ్ఛోద కాసార మంతజేరి
సర్వసీమల దృష్టి సారించి యొకచోట
వరలతామండపం బరసియరసి

సచివపుత్రుండు నేదియో సంస్మరించు
వానివలె నధోముఖుఁడునై మౌనమూని
నిలిచి యుంపున బిల్చినఁ బలుకకున్నఁ
దరలి పోదము రండంచు మరలఁ బిలువ

అతిదృఢనిశ్చయాత్ముఁ డయి యాతఁడు 'నేనిటనుండి రాను, ని
ర్గతులగు డీర'లంచు మను రాజకుమారక ! పల్కె నేమునుర్
గతియది వేరుగానక దినంబులు మూఁడట వేచి నిల్చి; యె
ట్లతఁడట రామి గన్గొని నిరాశులమై యరుదెంతు" మంచనన్.

ఉర్వీనాథతనయుఁ డుద్వేగవిస్మయా
క్రాంతహృదయుఁ డగుచు కటకలోక
సహితుఁడగుచు నంత చనియె నుజ్జయినికి
నవిరతంబు లగు ప్రయాణములను.

పురము వెలికి వచ్చి పౌరిఁబౌరి తనుజూచి
నిస్పృహాత్ము లైన నిఖిల జనుల
కెఱుకబరచె నంత ధరణీశసూనుండు
సచివతనయు దీనచరిత మెల్ల.

అంత పురమ్ముఁజొచ్చి మనుజాధిపసూనుఁ డదృష్టసర్వవృ
త్తాంతుఁ డసక్తచిత్తమున తండ్రికి మ్రొక్కి నధోముఖుండునై
యంతట మంత్రివర్యునకు నంజలి జేసె, తరించి రేయి, భూ
కాంతు ననుజ్ఞనొంది, చెలికాని యుదంతము నారయం జనెన్

తురగ మధిరోహణముఁ జేసి, త్వరితగతిని
నిద్రయును భోజనమ్ము నను, నిశలు పగలు
నెండవానలు ననక మహీశసుతుఁడు
బయనముంజేసి తత్సరోవరముఁ జేరె.

తన చెలికాని జాడ లేవి తత్సరసీతటిఁ గానుపింపమిన్
జనియెను రాజనందనుడు చయ్యన హంసతనూభవాశ్రమం
బునకు లతాంగికిన్ దెలియఁబోలును మిత్రునిజాడలంచు, నం
దునను శిలోపవిష్టయు నధోముఖ యైన వియచ్చరాంగనన్.

కని 'ఇదియేమి ఓ తరలికా!' యని పృచ్ఛయొనర్ప, హంసనం
దనయు సగద్గదస్వరమునన్ వచియించె 'మహానుభావ! ఏ
మనుదు వరాకి నింక? తమ రాత్మపురంబును జేరువార్తలన్
వినిచిన దర్శకుండు దురపిల్లి తపోమతి నిందుఁ జేరితిన్.

ధరణీసురసూనుఁడు సుం
దరుఁ డొక్కఁడు నన్నుఁ జేరి దర్పకవశుఁడై
'వరతను! చిత్రము తప మీ
సరణిని పొనరింతురొక్కొ జగతిని తరుణుల్?

ప్రాయమునకుఁ దగిన పనులనే యొనరించి
నింద తొలఁగియుంద్రు నిఖిలజనులు
నీ ప్రయత్న మిదియు నిర్భరాశ్చర్యమై
అతి విభిన్నరీతి నలరు నటివ!

జీవలోక సుఖమ్ముల నీవు రోసి
తపసుచే క్లేశపెట్టెదేఁ దనువు నిట్లు
వేయునేటికి నెచ్చెలీ! వృథయ సుమ్మి
ధను వధిజ్యంబు సేయుట దర్పకుండు!'

అని యెంత నివారణమ్ముఁ
బొసరించిన వినక నెండి ముమ్మొదటి గతిఁ
ననుఁ బ్రల్లదంబు లాడిన
గినుక మెయిఁ గన్నుదోయి కెంపు వహింపఁ.

పిడుగేల పడదు నీతల?
వడుగా! నీ జిహ్వ వేయివ్రక్కలు గాదే?
కడుపాపి నిన్ను దైవము
విడువక బాధింప డేల వివిధ శ్రమలఁ

ఉపదర్శిత ముఖరాగము
స్వపక్షపాత ప్రవృత్త పరకీరముగా
నెపమెంచి నిన్ను సేయుత
మిపు డెవ్వడు వేగిరించె నేత్రప్రభువుఁ!

అంత సుధాకరాభిముఖనై 'పరమేశ్వర! లోకపాలకా!
చింతన మన్యపూరుషునిఁ జేయఁక నిత్యముఁ బుండరీకు మత్
స్వాంతము నందుఁ గొల్చుటది సత్యమయేని అలీకకామి వీఁ
డింతట కీరరూపము వహించెడు' మంటిఁ బ్రహృష్టచిత్తనై.

భిన్నమూల మైన క్షితిజంబు పోలిక
ప్రాణహీనుఁ డగుచు బ్రాహ్మణుండు
ధరణిపడిన నంత పరిజనాక్రందన
నెఱిగికొంటి మీకు హితుఁ డటంచు'

అని పలికి సిగ్గు చేతను
వనితామణి మోమువంచి, బహుదుఃఖముచే
జనియించు నశ్రుజలముల
గనుగొనలన్ నిల్పలేక కడిగెన్ బుడమిన్.

'భగవతి! నీ ప్రయత్నములు భవ్యములైన నపుణ్యభాజనం
బగుట మదీయజన్మ మిది యంగనపొత్తు లభింప దింతకున్
దగుగతి ముందు పుట్టువున దత్ఫల మబ్బెడుగాక' యంచు నె
వ్వగ ధరణీశనందనుఁడు భగ్నహృదంతరుడయ్యె నంతటన్.

తరలికా లలితాంగి ధరణీశనందను
నంగ వికారమ్ము లరయుచుండ
తిర్యగాభుగ్నమౌ దేవరవదనమ్ము
గౌరీతనూభవ కాంచుచుండ

'ఓ దుష్టతాపసీ! యొనరించి తిదియేమి?'
టని సేవకశ్రేణి కనలుచుండ
ఎంతేని వగజెంది యింద్రాయుధాశ్వంబు
క్షితినాథసుతుని వీక్షించుచుండ

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D. P. R. I.
Acc. No.

పత్రలేఖ నివేదింప ప్రభుని రాక
దారి చూపంగ కేయూరదారకుండు
నమ్మహాశ్వేత గన్గొను వ్యాజమునను
రేని గనవచ్చె కాదంబరీ లతాంగి.

ఉద్ధృతామృత మైనట్టి యుదధి వోలె
ముక్తకర్ణిక యైన యంభోజ మట్లు
జీవనోన్ముక్తు డైనట్టి క్షితిపసుతుని
సంభ్రమంబున గాంచె నా చంద్రవదన.

'హా! కిమిద' మ్మని బహుధా
శోకించి శిరమ్మువంచి క్షోణిం బడుచో
వీక మెయిఁ మదలేఖయు
శోకవతిఁ లేవనెత్తి సొలిమిడి దీర్పఁ.

సుచిరకాలమ్మునకు లేచి, సుందరాంగి
కంఠమందు మహాశ్వేతఁ గౌఁగిలించి
'ఎట్టిదైన ప్రత్యాశ నీ కెలయు సకియ!
అదియు శూన్యమ్ము చూవె నా' కని వచించి.

'ఆహుతుని చేయు దేహమ్ము నగ్ని కనుచు
రమణి! నిను జూతు జన్మాంతరమున' ననుచు
రాజనందను చరణముల్ రాజవదన
కరములం బట్టి తనదు నంకమునఁ దాల్చె.

అతివకరము సోకినంత చంద్రాపీడు
దేహమందు బుట్టి తేజరిల్లె
చంద్రధవళదీప్తి, చదలందు నశరీర
వాణి యొండు వినగవచ్చె నిట్లు.

'ఉమ్మలికంబుఁ జెందఁజన దుగ్మలి! నీ విభు పుండరీకు దే
హమ్మది భూరికాంతిమయమై విలసిల్లెడు త్వత్సమాగమా
ర్థమ్ము మదీయలోకమున, శ్రద్ధమెయిన్ నరనాథసూను కా
యమ్మును శాపదోషపరిహారము గల్గెడుదాక సాకుడీ!

వీని యంతరాత్మ వెలయు మత్తేజస్సు
కానఁ జావు లేదు వీని కెపుడు
నమ్మకమ్ము మీకు నా మాటలన్ గల్గ
విడిచిపోదు నిందు వీని తనువు.

సోమధవళదీప్తి సోక నింద్రాయుధా
శ్వంబు నెక్కి చనిన పత్రలేఖ
హయసమేత యగుచు నచ్ఛోదకాసార
జలము లందుఁ గ్రుంకె సరభసముగ.

వార లట్లు మునుక వైచిన యంతలో
సరసిజలము లందు సంభవించి,
తపసితనయుఁ డొకడు తత్తరంబున లేచి,
దూరమందుఁ జూచి గౌరితనయ.

'నను సరిపోల్చుకోఁగలిగినావె లతాంగి!' యటంచు బల్కెనన్
'విను మటువంటి పాపిని కపింజల! కాను, సుహృజ్జనంబులన్
గొనకొని కాదటండ్రె? యదికూడునె? యెవ్విధినీటమున్గి? తె
వ్వని దయ పూర్వరూప మది వచ్చెను నీకు? వచింపగోరుదున్.

పుండరీకు డెందు నుండెడు వాఁడయ్య?
వాని విడిచి యొంటి వచ్చితేల?
వినదలంతు సర్వవృత్తాంత' మనియన్న
తరుణి కిట్లు బలికె తపసిసుతుడు.

'విను మిటనొంటి నిన్ విడిచిపెట్టి వియచ్చరు చాలదవ్వ నే
ననుసరణమ్ము జేసితి, వియత్పథగామియుఁ బుండరీకునిన్
గొనిచని చంద్రలోకమునకున్ శశికాంత మనోజ్ఞశయ్యపై
నునిచె తదీయ దేహము మహోదయనామ సభాంతరస్థలిన్.

"హిమకరు డొట నే నెఱుగుమింక కపింజల! నీ సఖుండు జీ
వములను కామదోషమునఁ బాయుచు శాపము నాకొసంగె కో
పమున 'దురాత్మ! పుట్టుమిక భారతవర్షమునన్ ప్రియాసమా
గమ సుఖహీనతన్ బరగి, క్రమ్మరఁ గ్రమ్మరఁ బుట్టుమా' యనెన్

నిరపరాధి కిట్టి నిరుపమ శాపమ్ము
నీ సఖుండు నీయ నేను కినిసి
'నన్ను వోలె నీవు నా కష్టసుఖముల
బాలుగొందు' వంచుఁ బల్కి పిదప

అమ్మహాశ్వేత యందు నాకైన ప్రీతి
హితము సేతునుగాక నే నితనికంచు
మర్త్యలోకమ్మునం దినుమారుమాత్ర
మితఁడు నాతోడఁ బుట్టి శపించినాఁడ.

నాశ మందరాదు లేశమైనను గూడ
నితని తనువు శాప మెడయు వరకు
కాన మామకీనకాంతి పోషితుఁ జేయ
దెచ్చియుంటి నిందు నిచ్చకోలది.

శ్వేతకేతు మునికి చెప్పు మీ వృత్తాంత
మతఁడు ప్రతివిధాన మాచరింప
జాలువాఁడు గాన సత్వరం బేగుమం”
చతఁడు వలికి నన్ను ననిచి నంత

నే నతిదుఃఖ వేగమున నింగినిఁ బోవుచుఁ గానగొక్క వై
మానికు దాటియుం జనెడిమాడ్కి కతండు 'తురంగమంబవై
మానవలోక మందు నభిమానము వాయ జనింపు'మంచు లో
నూనిన కిన్క శాపమిడ నుమ్మలికంబును జెంది పిమ్మటన్.

'శోకపరీతచిత్తుఁడను చూడక చేసితి తప్పు, ఖేచరే
శా! కరుణించి శాప ముపసంహరణం బొనరింపు' మన్న 'నా
వాకు లమోఘముల్ గనుక వారువపూటది తప్పనేర' దం
చీ కరణిన్ వచించె నుదయించిన నించుక జాలి నాపయిన్.

'ఎవని వాహనంబ వీవౌచు జనియింతు
వతఁడు మృతినిఁ జెంది నంత నీవు
జలములందుఁ గ్రుంక శాపవిముక్తియు
గలుగు నని వచించి పలికె వెండి

అనపత్యతాతాపమునఁ గుంది పౌనరించు
నుజ్జయినీశ్వరుం డుగ్రతపము
ఆరేని తనయుఁడై యవతరింపగఁబోవు
నుడు రాజు ప్రజలెల్ల రుల్లసిల్ల

శుకనాసమంత్రికి సుతుఁడౌచు జనియించు
నీ కూర్చు చెలి పుండరీకు డింక
ఆరాజచంద్రకుమార వాహన మౌచు
నుదయించి సుఖము లొందెదవుగాక!'

అనుట వినియు సద్యఃస్థిత మైన యుదధిఁ
బడియు నందుండి తురగరూపంబు దాల్చి
వెలికి వచ్చితి, హయరూప మలరుచున్న
పూర్వజన్మ సంస్మృతి యది పోలియ దనిన

'త్వత్సమేత యగుచు పత్రలేఖాంగన
సరసి మునిగి యెట్టి చందమయ్యె ?
కరుణ దెలుపు' మన్న కాదంబరికి నంత
వినిచె నిట్లు లా కపింజలుండు.

' తరుణీ జలపాతానం
తరచరితం బెఱుగ నేను తత్కథలెల్లన్
అరయంగఁగోరి యిప్పుడ
సురముని యగు శ్వేతకేతుఁ జూడం జనుదున్.

అధిపసూనుఁ డెందు నవతరించిన వాఁడో
మంత్రితనయుఁ డెందు మసలు వాఁడో
పత్రలేఖ యెందుఁ బరగునో తెలియంగ
పోదు మాని పాదమూలమునకు'

అని వచించి యాతఁ డంబరవీథిపై
నెగిరిపోయినంతనే లతాంగి
అధిపసూను తనువు నన్యశిలాస్థలి
నొనర నిలిపె నెడద నోర్పుదాల్చి.

స్నానమొనరించి, దేవతార్చనము సేసి,
దినము నిశయు నిరాహారదీక్ష గడపి,
రాజపుత్రుని దేహమ్ము రమణి యుదయ
సమయ మందున పాణిసంస్పర్శ దేల్చె.

అంతటన్ గపింజలావేదితం బైన
'శాపవృత్త మెల్ల సత్య మగుత!'
మనుచు నంతరాత్మ యందు సంతుష్టయై
కూరుచుండె కుసుమకోమలాంగి.

పెద్దకాలంబు గతియించె ప్రియతనూజు
డేల రాడన్న యారాట మెడద గలుగఁ
దెలియ గాంక్షించి పంపె సందేశహరుల
తనయు వృత్తాంత మరయఁగా ధరణివిభుఁడు.

దళపతి మేఘనాథు గని తత్పరివారము గాంచి యంత న
య్యలఘుగుణాఢ్య 'భద్రముఖులార! కనుంగొనినారలొక్కొ మీ
యొడయని మోము పూర్వమటులున్నదిగా, యికనేగి సత్యముఁ
దెలుపుడు మీకు సూచినది దేవర కంచు వచించి వెండియుఁ

త్వరితక నామధేయుఁ డగువానిఁ గుమారక బాలసేవకుఁ
'బరుగున వీరి వెంటజని పార్థివచంద్రుని తోడ సత్యపుఁ
దెర గెరిగించి ర'మ్మనుచు దేవి వచించిన వాఁడు పోయి, త
ద్ధరణిపు తోడ నిట్లని యథార్థకథాకథనంబు సల్పెడుఁ.

వసుమతీశ్వర ! భయ మందవలదు, స్ఫుటిత
హృదయుఁ డయ్యును యువరాజు ధృతశరీరి.
శాపవశత చంద్రాపీడ సచివతనయు
లీ భవమ్ములఁ బడు వెత లింక వినుఁడు'

అని తదద్భుత చరితమ్ము నతఁడు వలుక
నిరవశేషంబుగా విని నెమ్మనమున
'నాకు జీవితసంధారణమ్ము సేయ
నందు జనుకంటె వేఱుపాయమ్ము లేదు'

అని తలంచి నృపతి ఆత్మీయకాంతతో
సచివుతోడ నతని సకియతోడ
నరిగి చేరె నంత నచ్ఛోద కాసార
మవిరతంబు లగు ప్రయాణములను.

అంతట వారిరాక విని హంసతనూభవ సిగ్గుచే గుహా
భ్యంతరసీమఁ జొచ్చె, మదిరాత్మజ మూర్ఛను జెందె, నట్లవ
స్థాంతరులాట వారు, సచివాగ్రణి భూరమణుల్, దదీయసీ
మంతిని రాజవల్లభఁ, గ్రమంబున నాశ్రమసీమఁ జేర్చినన్.

సర్వయత్నములను చాలించి సుప్తిని
జెందు వాని బోలి నందనుండు
నుర్వి వ్రాలియున్న నుజ్జీవితుం డంచు
దలఁచి యాశ్రమమున నిలిచె నృపతి.

'ఎవఁడు కామోపహతబుద్ధి నవినయప్ర
వర్తనముసేసి, దేవతాపదము వాసి;
జగతి శుకనాస సూనుఁడై జన్మ మెత్తె
వెండి యాతండె వ్యామోహవిగతబుద్ధి

కాబు లాడినంత కనలి మహాశ్వేత
శాప మిడిన కీరజాతిఁ బుట్టె'
అని వచించువేళ మునిరాజు జాబాలి
అఖిలకళలు నిల్చె నాత్మ రసన !

పొలిచినంత రసన పూర్వజన్మోపాత్త
సర్వవిద్య లట్లు జనన మందె
హంసుతనయ యందు నైన రాగాదిక
స్మరణ లెల్ల నాదు స్వాంతసీమ !

'రసపారవశ్య బలమున
నిసి గడచుట లన్నివేళ నెటి పొడముట లా
కస మందు నినుఁడు దోచుట
లిసుమంతయు నెఱుఁగ' నంచు ఋషి లేచి చనెన్

ఆ కపింజలుండు హారీత సహితుఁడై
యరుగుదేరఁ జూచి యతనితోడ
'కుశలమున్నె తండ్రి ? కుపితుండె ? నావృత్త
మెరిగి యేమి బలికె గురు' డటన్న.

'అనుగుచెలిమికాడ ! అఖలవృత్తాంతంబు
దివ్యదృష్టి వలనఁ దెలిసి గురుఁడు
ప్రతివిధానకర్మ ప్రారంభమును జేసె
తురగభావ మంత తొలగె నాకు !

అంత సురమునీంద్రు నాశ్రమ వాసినై
యున్న నన్ను నేటి యుదయవేళ
చనవు మీరఁ బిల్చి "జాబాలి యాశ్రమ
వాసి యైన వాఁడు నీ సఖుండు

పొడమె వాని కిపుడు పూర్వజన్మస్మృతి
యందువలన నరిగి యరసి వాని
నస్మదీయమైన యాశీస్సు లందిచ్చి
తెలుపు మయ్య నాదు పలుకు లిట్లు.

'కర్మపరిసమాప్తి కల్గునందాక జా
బాలి యాశ్రమంబు వదల జనదు'
అని వచించె గురుఁడు నంబయు నీ మీఁది
నెనరు చేత మిగుల వనట జెందె.

దైవముని యొనర్చు తత్కర్మయం దుప
జీవినీ ప్రవృత్తి సెలఁగు చుండి
ఆమె నీదు మూర్ధ మాఘ్రాణమును జేసి
పదియుఁబదిగ నాకు నదె వచించె'

వచనకరుఁడు వినయపరుఁడు మహాత్ముఁడు
బహుకృతజ్ఞబుద్ధి పరమశాంతుఁ
డటు వచించి యప్పు డంతరిక్షంబుపై
నెగిరిపోయె నా కదృశ్యుఁ డగుచు.

కతిపయ దివసములకు ను
త్పతనము గావించు శక్తి వచ్చిన గౌరీ
సుతఁ బోయి జూతుఁగాకని
యతులిత సమ్మోహనిశ్చయాత్ముఁడ నగుచున్.

పరమకౌతుకమున ప్రాతర్విహారంబు
వ్యోమవీథి సలుపు చొక్కనాఁడు
నుత్తరాశఁ బట్టి యొకకొంత దవ్వేగి
యలసి విశ్రమించి యరుగ నెంచి.

కొలని యొడ్డునందు జెలువొందుచున్నట్టి
యవనిజాగ్ర మొండు నాశ్రయించి
యలపు సెందియుంట నట్టె నిద్దురపట్టి
చాలకాలమునకు మేలుకొంటి.

అరసినాఁడ నంత నాత్మదేహము తంతు
పాశబద్ధ మగుట, పాశరహిత
కాలభటుని వోలి క్రాలెడు నొక్క చం
డాలమృగయు నాదు మ్రోలఁ గంటి.

పక్కణంబునకును వాఁడు గైకొనిపోయి
చూపె నన్ను నొక్క సుందరాంగి
కామె 'ప్రాప్తమైతివా పుత్రకా!' యంచు
నగుమొగమ్ముతోడ నన్నుఁ బలికె.

దారుపంజరమునఁ జేరిచి నన్నంత
గడియవైచి, యొక్క గడియసేపు
మౌనమూనె నామె, ప్రాణపరిత్యాగ
బుద్ధి పొడమి మౌనముద్రఁ గొంటి.

ఉపవసించినాఁడ నుపనీతపానాశ
నమ్ము లించు కేని నాడుఁ గొనక,
అపరదివస మందు నశనకాలము మించి
పోవుచున్న వేళ నా వెలంది.

సురభి సుశీతలోదకము. సొంపగు పండ్లను దెచ్చి 'ఎందుకీ
నిరశనదీక్ష క్రుంగెదవు నీ వవిచారత ? క్షుత్పిపాసలన్
దొరకిన దాన దీర్చుకొని తుష్టిగొనున్ బహుపక్షివర్గ మి
త్తెరగున వానికిన్ బలుపుతిండి లభించునె కాంక్ష సేసినన్ !'

సాదరోక్తు లిట్టు లాయమ్మ వచియింప
విస్మితాత్ముఁడను వివేకి నగుచు
నడప క్షుత్పిపాస లాహారముం గొని
మాననైతి నాదు మానవృత్తి !

అరిగిన కొన్నినాళ్లటుల నంతట నొక్కదినంబునందు భా
స్కరుడుదయింప మేల్కొనుచు గాంచితి గాంచనపంజరంబులో
వరలుట నేను, అందమగు పట్టణముం గని 'ఏమిటంచు త
త్తరము కుతూహలమ్ము పడి తద్గతి నారయ మానవృత్తిమై.

కువలయనాథ ! మీ కొలువుకూటము సేర్చిన దంత నన్ను నీ
కువలయనేత్ర, దీని కత కొంచె మెఱుంగను, ఎందుకోస మీ
ప్రవిమల మంగళాంగి నను బంధితుఁ జేయుచు నిందు దెచ్చెనో
అవగతమింత కాదు విదిశాధిప !' యంచు శుకమ్ము పల్కెనన్.

అది విని శూద్రకేశ్వరుడు హర్షకుతూహల మానసుండునై మదవతి తోడితెమ్మనిన మాత్రన తెచ్చెను సేవకుండు న మ్ముదితయు 'వింటివే! భువనభూషణ! భూపతి! రోహిణీపతీ! కథనము సేయ వీఁడు తనగాథ భవత్కథ నింపు పుట్టఁగన్.

ఇతని కేను జనని నిందిరాదేవిని
ఈ భవమ్మునందు నితఁడు మరల
వలపులాడి కొరకుఁ బయనమ్ము సేయంగ
దివ్యదృష్టి నరసి దేవమునియు.

'వినయహీను డెప్పు డనుతాప మొందక
తొలఁగ నేర డతని దోసగు నుండి
కర్మపరిసమాప్తి కల్గెడు నందాక
సాను మితని మర్త్యలోక మందె!

అనుతాపము సెందిన తత్
క్షణమున విడువంగవలయు గమలా!' యనుచున్
నను బనుపుసేసె వీనిని
వినిబద్ధు నొనర్చియుంటి వినయము గఱపన్!

శాపావసాన సమయము
ప్రాపించెను వీని కర్మ పరిపూర్తి గనన్
భూపాలచంద్ర! మీరలు
శాపానంతరము నందు సమసుఖవంతుల్!

త్వత్సమీపమునకు తత్కారణమ్ముచే
వీనిఁ దెచ్చియుంటి మానవేంద్ర !
జగతిఁ దొలఁగియుండఁ జండాలజాతిలో
ప్రభవ మంది యుంటి ప్రభువతంస !

జనన మరణ జరావ్యాధి సంయుతములు
దుఃఖబహుళ దేహంబులఁ దొఱగి మీర
లిష్టజన సమాగమసుఖం బింక ననుభ
వింపు'డని చెప్పి సుదతి ద్యోవీధిఁ జనియె.

పూర్వజన్మమందుఁ బుడమిపై బడియున్న
తనదు తనువు గూర్చి తలచి సంత
కాయ మెల్లఁ గాల్చు కామానలంబును
అవనిపతి యెడంద రవులజొచ్చె !

పుండరీకాత్మయా మంత్రిపుత్రు డంత
గౌరిసుత యందు గల్గు నుత్కంఠ వలన
నవనిపతి వోలె నా రతీధవుని చేత
నింతయని చెప్పగారాని యిడుమ నందె.

సురభిమాసమ్ము సనుదెంచె, సుమచయమ్ము
పరిమళమ్ముల విరజిమ్మె; నిరుపమాన
సుందరము లౌచు సుమలతల్ కందళించె
ప్రేమమయ మౌచు దోచె ధాత్రీలలామ!

ఆ మధుమాస శోభలకు నాకులపాటును జెంద డెందమున్
కోమలగాత్ర చిత్రరథు కూతురు కొండొక సందె జామునన్
ప్రేమభరమ్ముచే విభుని గ్రీవము గట్టిగఁ గౌఁగిలింప తత్
స్వామి సచేతనుం డగుచు చందనగంధికిఁ బ్రీతి నిట్లనున్.

'భయము సెందవలదు పంకేరుహాననా!
కంఠసీమ నీవు గౌఁగిలింప
మఱల బ్రతికినాడ మగువ! రెండవసారి
విగతశాపవృత్తి వెలసె దీన.

శూద్రకాఖ్య తనువు సుందరీ! విడనాడి
నీకుఁ బ్రియము నైన నృపకుమార
మూర్తి దాల్చినాడ ముదిత! హంసాత్మజా
వల్లభుండు శాపవర్జితుండు'

అని వచించి చంద్రాపీడు తనువు నందు
చంద్రముడు నిల్చె, నంతరిక్షంబు నుండి
ఆ కపింజలు కరమునం దాత్మపాణి
పుండరీకుండు గీలించి పుడమిఁ జేరె!

హంస చిత్రరథుల నానందవారాశి
వీచు లందు దేల్చ వెడలె నంత
హేమకూటమునకు నెలమిఁ గేయూరక
దారకుండు వ్యోమచారి యగుచు.

మదలేఖ విలాసవతీ
పదముల పై నృపతి పాదపద్మంబుల పై
నుదురాన మ్రొక్కి 'దేవా !
బ్రదికెను యువరా జదృష్టవంతులు మీరల్ !'

అని వచింప నృపతి హర్షాంబునిధి దేలి
సుతుడు వెలయుచున్న చోటి కరుగ
జనక చరణసరసిజముల చంద్రాపీడు
డొఱిగి మెఱగె భక్తిపరవశమున.

చెలువుమీర శిరము చెక్కిలి ముద్దాడి
చుంబనంబు చేసి సుతుని నుదురు
బిగ్గ కౌఁగిలించి ప్రియనందనునిఁ దేల్చె
లాలనముల నవ్విలాసవతియు !

మంత్రివర్యుఁడైన మహనీయు శుకనాసు
మరల మరల మ్రొక్కె మహిపసుతుఁడు
పుండరీకుఁ జూపి భూనాథపుత్రుండు
ధరణిపతికి సచివదంపతులకు.

'మన వైశంపాయను డిత'
డని చెప్పిన సంతసించి రందఱు మదిలో
క్షణమట్లు గడచె నమ్మోయి
ననుకొనకయె నాటిరేయి యది వారలకున్.

ఆ తొలిసంజవేళ కట హంసుఁడు చిత్రరథుండు జేరి, త
చ్చేతము ఉల్లసిల్లగ విశిష్టసమస్త కథానులాప సం
భూతమహోత్సవంబులను బ్రొద్దులఁబుచ్చిరి మంత్రివర్యుఁడున్
భూతలనాథుడున్ దమకు భూరిసమాదరణమ్ము జూపగన్.

క్షితిపతనూజు తోడుకొని చిత్రరథుండును హేమకూట మం
చితగతిఁ జేరి సంతసము చెల్వము మీరగఁ బెండ్లి జేసె త
త్సుతకును రాజపుత్రునకు సుందరి డెందము గందళింప, రా
జ్యతరుణిఁ గూడ కాన్కయిడె నల్లునకున్ బరమాదరమ్మునన్.

ఆతరి వేడ్కమీరగ వియచ్చరనాథుఁడు హంసుఁ డమ్మహా
శ్వేతకు బుండరీకునకుఁ బెండిలిఁ జేసె మహోత్సవమ్మునన్
ప్రీతి స్వకీయ రాజ్యపదవీ రమణీయ సువర్ణపీఠి జా
మాతృ వశమ్ముఁ జేసె గుణమంజులు డాతఁడు తృప్తచిత్తుడై.

కడు విషణ్ణ యగుచు కాదంబరీదేవి
నాథు వదన మొక్కనాడు జూచి
'ఆర్యపుత్ర ! ఎచట నా వరాకి చరించు
పత్రలేఖ కంటఁబడ 'దటన్న.

'రోహిణీ లతాంగి మోహినీ ! ఆ లేమ
చంద్రలోక మందు సంచరించు
శాపగతుని నన్ను సంసేవనము సేయ
పత్రలేఖ యగుచు ప్రభవ మందె.

ఇచట మరల నేను నింకొక్క జన్మంబు
నందవలసి యామె త్యక్త యయ్యె,
చంద్రలోక మేగి చరియించు నయ్యంతఁ
జూడవచ్చు నచట సుదతి!' అనియె.

శ్వశురగృహము నందు దశరాత్రములు నిల్చి
నృపకుమారు డంత నిజపురమ్ము
చేరి రాజ్యలక్ష్మి చెలి పుండరీకున
కప్పనంబుఁ జేసె నొప్పు మీఱ!

ఉజ్జయినీవాస మొనరించు కొన్నాళ్లు
ఆత్మీయ దేశమం దైనరక్తి
హేమకూటంబునం దెసలారు కొన్నాళ్లు
గంధర్వరాజుపై గలుగు ప్రీతి

చంద్రలోకమునందు చరియించు కొన్నాళ్లు
రోహిణీరూప ప్రలోభ బుద్ధి
అచ్ఛోద సీమయం దలరారు కొన్నాళ్లు
పుండరీకుని యందు పొసగు మైత్రి

సుందరములైన యాయాయిచోటు లందు
నెల్లవేళల సంప్రీతి యెసక మెసఁగ
రమ్యకాదంబరీ చిరప్రణయమధుర
పాశబద్ధుఁడై మెలఁగు పృథ్వీశసుతుడు.

చంద్రాపీడుఁడుఁ బుండరీకుఁడు విలాసప్రేమమాధుర్య ని
స్తంద్రుల్ పొందిరి సర్వసౌఖ్యములు, శశ్వత్సాధు కాదంబరీ
సాంద్రప్రేమము హంసరాజతనయా సాంగత్యసంపత్తి రా
జేంద్రత్వమ్ము పరస్పరావిరతియున్ హేలాగతిన్ గొల్వఁగన్ !

*

Some Opinions

THE INDIAN P. E. N.
October 1, 1944

KADAMBARI : by A. Naga Gopala Rao. Second Edn.

The famous poet Bana's well-known work in Sanskrit is here presented in an admirably condensed and readable manner. Eschewing the lengthy descriptive details of the original, Shri Naga Gopala Rao has confined himself to the essentials of the story. He has succeeded in retaining in his work the spirit of the illustrious original and this is indeed an achievement. Gifted with a facile pen, he has imparted to his verses smoothness, sweetness and simplicity. I have immensely enjoyed reading the book, and congratulate the young author on his creditable performance of a difficult task.

K. V. GOPALASWAMY Esq., M.A. (Oxon)
Barrister-at-Law, Registrar, Andhra University

Thanks for Kadambari. It is excellent.

72

THE HINDU
May 17, 1942

Bana's Kadambari is a very well-known book in Sanskrit literature. The story has been so intricately woven and the descriptions have been so imaginatively and extensively spun out that Bana has earned a special reputation. 'Banochistam Jagatsarvam' has become a very popular saying The whole world (of literature) is but crumbs left at Bana's feast.

In the original this work is very extensive, covering hundreds of pages with its luxuriant description in a highly ornate style. Sri Naga Gopala Rao has practically omitted the descriptive portions and condensed the work into about a thousand lines of poetry. He has closely followed the original version of the story. His verse has a flow all its own and the style he employs is simple and easily understandable. This author does not eschew long-winded verse. But he has kept it at a minimum and employed quick short lines with great effect.

B. HANUMANTHA RAO Esq., B.Sc. (Engg) (Lond)

Your work is a welcome contribution to our literature. The poems are fluent and throbbing with melody.

THE MODERN REVIEW
May 1, 1942

KADAMBARI : by A. Naga Gopala Rao. Bezwada.

The above book is an excellent adaptation in Telugu Verse of Bana's original in Sanskrit. These poems are of fine artistic quality and have been treated in a compact and lucid form. In its modernity, the book enhances the elemental grandeur and the classical beauty of Bana. The get-up of the book is attractive and the poems contained in it form a very pleasant study.

S. V. SUBBA RAO Esq., B.Sc. (Hons) (Edin)

This compact and pleasant book contains some of the finest poems I have ever read.

74

ఆల్ ఇండియా రేడియో . మద్రాసు

14 . 3 . 1942

కా దం బ రి

రచయిత : అద్దేపల్లి నాగగోపాలరావు గారు, బెజవాడ. పద్యకావ్యము. డాక్టర్. సర్ కె. వి. రెడ్డినాయుడుగారికి కృతి ఇచ్చారు.

బాణుడు వ్రాసిన సంస్కృతగ్రంథమునకు ఇది తెలుగు అనువాదము. కథకు సంబంధించి జాగ్రత్తగా మూలమును అనుసరించియే ఈ కవి నడచినాడు. మూలమునందలి వర్ణనములు మున్నగువాటిని వదలి కథాసంగ్రహమును మాత్రము తెల్పుటకు కవి యత్నించెను.

కథాసరళి ఇందు సులభముగ అవగాహనకు వచ్చుచున్నది. ఈ కవియు అచ్చటచ్చట వర్ణనల గావించెను. కాని అవి తగినంతగా ఉన్నందువలన కథనడకకు అడ్డురాలేదు.

రసపాత్రపోషణలు ఏలోటు రాకుండా జరిగినవి. మూలమును చదువకున్ననూ అందలి రసపరిపాకమును దీనివల్ల చాలవరకు పొందగలరు.

సామాన్యులకు సైతము అర్థమగు భాషను ఉపయోగించి పద్యధారకు ఆటంకము కలుగకుండ భావముల బట్టి మార్పులను గావించుకొనుచు కథను చక్కగ నడిపించినారు. కథలో పాత్రలను ప్రవేశపెట్టుటలో ఈ కవికి ప్రత్యేకత ఉంది. అసలు

గ్రంథమును ప్రారంభించుటలోనే ఈ ప్రత్యేకత గోచర మౌతుంది. ముందు పాత్రలచే మాట్లాడించి, కథ నడకతో పాత్ర, గుణములను తెల్పుతూ వచ్చారు.

అసలు కథానాయికను ప్రవేశపెట్టుటలో కవి ఒక క్రొత్త పంథాను త్రొక్కినారు. నాయికానాయకుల సంయోగఘట్టమును ఎంతో సహజంగా చిత్రించినారు.

అచ్చు ఆకతి ఆకర్షవంతంగా ఉంది. సారస్వతాభిమానులు. మూల్యమునకు తగిన లాభమునే పొందగలరు.

గ్రంథ విమర్శ : పింగళి నాగేశ్వరరావు గారు.

ఆంధ్ర వారపత్రిక . మద్రాసు

20 . 8 . 1941

'కాదంబరీ రసజ్ఞులకు ఆహారంగూడా రుచించదు' అనే సూక్తికి పుట్టినిల్లైన కాదంబరి సంస్కృతములోని మేలి గ్రంథములలో నొకటి. దానిని పలువురు ఇంతకుమున్నే తెనిగించినారుకూడా. పెక్కు కృతులను కన్నవారూ, కొన్నవారూ అయిన శ్రీ నాగగోపాలరావు గారు నేడు సంగ్రహంగా చక్కగా అనువదించారు. భాషకు లొంగని బాణుని భావబాణాలు ఇతరభాషల్లో అతకటం అంటే ఉన్న కష్టం తెలిసిన వారు ఈ అనువాదాన్ని చులకన చెయ్యరు.

కృష్ణా పత్రిక . మచిలీపట్నము
20 . 3 . 1942

సత్కవిహృదయం ఒక చక్కని వీణవంటిది. ఆ కవి హృదయ మెంత గంభీరమో దాని స్వరమంతటి శొగసైనది. ఆ హృదయ మెంత శాంతమో ఆ స్వరమంతటి మధురమైనది. పిన్న వాడయ్యును నాగగోపాలరాయు డొక సత్కవి. చక్కని పండితుడు. కవిత్వమో రాయంచనడక వంటిది. ఈతడు 'కాదంబరి'ని తెలుగుసేతలో పైన సూచించిన మృదుసంపదల నన్నిటినీ కొల్లగొనినాడు.

భారతి . మద్రాసు
7 . 3 . 1942

బాణుడు సంస్కృతములో రచించిన కాదంబరికి ఇది తెలుగు అనువాదము, పద్యరూపము. మూలములోని అతి విస్తృత కథ వర్ణనముల నన్నిటిని మానుకొని ఇందులో సంగ్రహ రూపమును దాల్చినది. కథాసరళి ఇందులో సులభముగా అవగాహనకు వచ్చుచున్నది. పద్యధార పదిలముగానే యున్నది. మూలములోని భావములను అనువాదములోనికి తెచ్చుటకు అనువాదకులు చాల శ్రమించి యుండవలెను. భావములకు తగిన భాష ఈ పద్యములలో పట్టుపడినది. మూల గ్రంథమును చదువలేని వారికి అందలి రసపరిపాకము దీనివల్ల యథోచితముగా అవగాహన కాగలదని చెప్పవచ్చును.

వి భూ తి . సికింద్రాబాద

25 . 6 . 1942

మహాకవి బాణుని సుప్రసిద్ధమైన కాదంబరీ గ్రంథముయొక్క కథాసంగ్రహమునే శ్రీ అ. నా. గో. రావు గారు సులభ మగు శైలిలో సూటిగ హృద్యములగు పద్యములతో నల్లి విద్యార్థిలోకమునకు ఉపకార మొనర్చినారు. కవితాధార కాఠిన్యాది దోషముల కతీతమై రావుగారి పరిష్కృతకళా లాలిత్యమునకు సాక్ష్యమును సంతరించుచున్నది. తెలుగు పొత్తములలో నింతటి ముద్రణాసౌందర్య సౌభాగ్యము లంది నవి అరుదు. వీరి యెల్ల పుస్తకములందును ముద్రణాభినవ కళానైపుణ్యము మురిపెము కలిగించుచుండును. ఇది ప్రచార బాహుళ్యము నందుననుటలో సందియములేదు. గ్రంథకర్త గారు అభివంద్యులు.

గృహలక్ష్మి . మద్రాసు

1 . 4 . 1942

కాదంబరి : ఆంధ్రీకర్త . శ్రీ అద్దేపల్లి నాగగోపాల రావు. బాణుని సంస్కృత మూలమునకు తెనుగున చక్కని అనువాదము. రసవంతమగు పద్యరచన. ముచ్చటయిన ప్రచురణము.

కళాప్రపూర్ణ . కవిసమ్రాట్

శ్రీ శ్రీ శ్రీ విక్రమదేవవర్మ మహారాజులుం గారు

జయపురం

5 . 3 . 1942

శ్రీ అద్దేపల్లి నాగగోపాలరావుగారు తెలుగు పద్దెములతోడ సంక్షేపముగా ననువదించిన 'కాదంబరి' యందుఁ గల కొన్ని పద్యములను జదివితిని. అవి మృదుపదకలితములయి మనోహరములుగా నొప్పుటవలన నప్పొత్తము తెలుఁగు దెలియు వారి సమాదరణమును గాంచెడిని.

కళాప్రపూర్ణ . మహామహోపాధ్యాయ

తాతా సుబ్బారాయశాస్త్రి గారు . విజయనగరం

13 . 3 . 1942

తాము రచించిన యాంధ్ర కాదంబరిని జదివితిని. బాణుని కాదంబరిని చదివినపుడు వర్ణనాసక్తచిత్తులై కథాసందర్భము నేకాకారముగ గ్రహింపజాలక రసాస్వాదమును విలంబముగ బొందుచున్నారు. తాము రచించిన యీ కాదంబరిని చదివినచో పాఠకుల కట్టి శ్రమ యుండదని తలంచుచున్నాను.

కళాప్రపూర్ణ . మహామహోపాధ్యాయ

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి గారు . రాజమహేంద్రవరము

11 . 3 . 1942

కాదంబరి సంస్కృతమున 'బాణోచ్ఛిష్టం జగత్సర్వ' మని ప్రసిద్ధి గాంచిన బాణ మహాకవిచే రచింపబడినది. దీనిని శ్రీమదద్దేపల్లి నాగగోపాలరావు గారాంధ్రీకరించి ప్రచురించిరి. గ్రంథముద్రణ మెట్లు ముద్దులు మూటగట్టుచున్నదో గ్రంథ నిర్మాణము గూడ నట్లున్న దను టతిశయోక్తి కాఁజాలదు. శ్రీ నాగగోపాలరావుగారి కవిత్వము నాతికఠిన మృదుమధుర శైలిం దగిలి పండితపామర హృదయ రంజకముగా నుండు ననియు నం దెట్టి దోషములు గానవచ్చుట లేదనియు మనవి చేయుచున్నాను.

మొదట నేనీ గ్రంథము చూచినంతలో నిం దాధునిక కవుల వ్యావహారికాది ప్రయోగము లుండునని తలంచితిని గాని గ్రంథము చదువ నారంభించినతోడ నాగగోపాలరావుగారు నవనాగరకులుగాఁ దోప వచ్చినను బూర్వాచారపరులం బోలి పూర్వ కవుల మార్గమునకు భిన్నమైన మార్గమునం బోయినవారు కారనియు వారి కవిత్వము సర్వజన సమాదరణీ యం బగుననియు నభిప్రాయము కలవాడనై నాగగోపాలరావు గారి కితోధిక మహాగ్రంథములు రచించుచు ఆయురారోగ్యై శ్వర్యములు గలిగి వర్ధిల్లుచుందురుగాక యని కోరుచున్నాను.

కళాప్రపూర్ణ
శ్రీ త్రిపురాన వేంకట సూర్యప్రసాదరావుదొర వారు
శ్రీకాకుళము
29 . 11 . 1943

మీ కాదంబరి మూలక
థాకలనా సంగ్రహణ సమంచితరచనా
సౌకర్యధుర్యపద శ
య్యాకోమల పద్యహృద్యమై యలరారున్.

వెకిలి చూపు లేక వెగటుఁదావులు లేక
పాటులేక భంగపాటు లేక
మదికిఁ బ్రమద మొసఁగు మంచి కాదంబరి
సంగ్రహించినావు సత్కవీంద్ర!

నీ కృతులకు భవత్కృతస్వీకృతులగు
శ్రీ కృతులకును జిరతరస్థితి ఘటించి
యెల్లశుభముల గోపాలుఁ డిచ్చుఁగాక!
నాగగోపాల సుకవిపున్నాగ! నీకు.

కళాప్రపూర్ణ . కావ్యస్మృతి తీర్థ
జనమంచి శేషాద్రిశర్మ గారు . కడప
16 . 1 . 1944

తమ రాదృతిమై నంచెదారి ననిపిన కాదంబరి చేరినది. తమ రచన బాణ కృత కాదంబరికి ఛాయవలె నున్నది. కాదంబరి కథ మీ యాంధ్రీకరణము సుబోధము చేయుచున్నది.

మీ కవిత్వ మిక్కాలపు లక్షణములం జొప్పించుకొనక ధారాశుద్ధి గలిగి పరమపావనమై యలరారుచున్నది.

ప్రాక్పుణ్యా పరిణతింగాని శైలి మనోహరముగ నలవడ దని పెద్ద లందురు. అది సత్యమేయని మీ కవిత చాటుచున్నది. పద్యరచనయందు శ్రమంపడిన విధము గానరాదు. మీ యీ కవిత్వము 'వీనుల విందై యమృతపు సోనల పొందై' యన్న ట్లున్నది. ఇట్టి మీ యీ కృతి సుకృతి గేయమై వెలయఁగల దని నమ్మెదను. తిక్కనాదుల శైలిం బోలియున్న మీ గ్రంథము సర్వతోముఖవ్యాప్తిం గాంచుగాత మని కోరెదను. సర్వేశ్వరుఁ డిట్టి యుత్కృష్ట గ్రంథరచనకు మిమ్ముఁ బురికొల్పి ధన్యుం జేయుఁగాక యని యాశించుచున్నాను. రసాస్వాదనమున సరసకవులు సంతృప్తులై మిమ్ము స్మరించుచుందురుగాక. మీ రాయురారోగ్య భాగ్యవంతులై చెలంగుదురుగాక!

కళాప్రపూర్ణ . శతావధాని

చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి గారు . కడియము

1 . 3 . 1942

భవద్విరచితమై సుష్ఠుముద్రితమై నాకడ కంపఁబడిన ఆంధ్ర కాదంబరి నేడు కార్యాంతరవ్యాప్తియున్నను ఏకదీక్షగాఁ జదివి ఆనందించితిని. సుకవిత్వమున కెన్ని యోగ్యత లుండవలయునో అన్నియును మీ రచన యందు గోచరించుచున్నవని వ్రాసినచో సూత్రప్రాయముగా మీ కవిత్వాభినందనము చేసినట్లగు నని అంతమాత్రమే వ్రాసి ముగింతును.

పరమేశ్వరుఁడు మీ కింకను ఇట్టి సత్కావ్యరచనా కౌతూహలము వృద్ధి నందించి ఆయురారోగ్య భాగ్యాదికము కటాక్షించి రక్షించుఁగాక యని ఆశీర్వదించుచున్నాఁడను. మఱియు మీ కృతిని విద్యాశాఖాధికారులకుఁ బంపుచో నెవరి యభిప్రాయములతోఁ గాని పనిలేకయే విద్యార్థులకు పాఠ్యగ్రంథముగా నియమింతురని నేను విశ్వసింతును.

విద్యాప్రవీణ

జమ్ములమడక మాధవరామశర్మ గారు . తెనాలి

6 . 8 . 1942

విశిష్ట యోగ్యతాభావనీయ మగు కాదంబరిని సుఖచర్వణీయముగ స్వాదువుగ చేసిన శ్రీ అద్దేపల్లి నాగగోపాలరాయుని అభినందించుచున్నాను.

కళాప్రపూర్ణ . సాహిత్యచక్రవర్తి
చిలకమర్తి లక్ష్మీనరసింహము గారు . కాకరపర్రు
20 . 11 . 1943

మీరు దయతో నా కంపిన యాంధ్ర 'కాదంబరీ' పద్యకావ్యమును జదివించుకొని వింటిని. కవిత్వము సరసమై సులభమై యున్నది. కాదంబరి నాంధ్రీకరించుట మిక్కిలి కష్టము. బాణ విరచితమైన మూలగ్రంథము బహుదీర్ఘ సమాసములతోడను, శ్లేషలతోడను, క్లిష్టపదములతోడను నిండియున్నది. అటువంటి సమాసములను శ్లేషలను విసర్జించి సర్వజన సుబోధక మగునట్లు మీరు తెనిగించుట శ్లాఘాపాత్రము. బాణుని కాదంబరి లోని కథాసందర్భము తెలిసికొనుటయే మిక్కిలి కష్టము. మీరు రచియించిన యాంధ్రకాదంబరి జదువుకొన్నవారికి దానిలోని కథాసందర్భమంతయు గరతలామలకముగ దెలియును. అందుచేత మీగ్రంథ మాంధ్రుల కుపయోగకరమైనది. రసగ్రహణపరాయణులైన యాంధ్రులు దీనిం జదివి, రసముంగ్రోలి యానందింతురుగాక! పరమేశ్వరుడు మీకు దీర్ఘాయురారోగ్యముల నిచ్చుగాక!

కాటూరి వేంకటేశ్వరరావు గారు . మచిలీపట్నం
6 . 7 . 1942

సరసకవితాధురంధరులైన శ్రీ నాగగోపాలరావు గారు కథాప్రధానముగా తెలిగించిన కాదంబరి అనే గ్రంథం వీనులవిందే కాక కనువిందు కూడా కూర్చింది.

ప్రభుత్వాంధ్రానువాదకులు

చెన్నాప్రగడ భానుమూర్తి గారు . భీమవరం

23 . 5 . 1942

శ్రీ అద్దేపల్లి నాగగోపాలరావు గారి 'కాదంబరి' సాకల్యముగఁ జదివినాఁడను.

షేక్స్పియర్ మహాకవి యొక్క నాటకముల కథాంశము 'ల్యాంబ్సు టేల్సు' రూపమున సంగ్రహముగా వెలయింపఁ బడినట్లు, సంస్కృత మహాకవుల కృతుల యందలి కథాంశ మును సంక్షిప్తముగా తెనుగున అదియును ఛందోబద్ధముగా సర్వజనహృదయంగమ మగునట్లు రచించుట యెంతయు దుర్ఘటమైన కార్యము. ఇట్టిపనిని సఫలముగా నిర్వహించుటకు అసాధారణ ప్రతిభయు పరిశ్రమయు గావలసియున్నవి. ఇట్టిపనికిఁ బూని ప్రథమప్రయత్నముననే ఇంత సాఫల్యము గాంచిన నాగగోపాలరావు గారెంతయుఁ బ్రశంసాపాత్రులు.

అభినవవాగనుశాసన

మల్లాది సూర్యనారాయణశాస్త్రి గారు . ధవళేశ్వరం

22 . 7 . 1942

బాణ కాదంబరీ కథాభావమునకు
నద్ది మనఁగ స్వతంత్రకావ్యం బనంగ
నాగగోపాలు కవిత విన్నాణ మగుచుఁ
బద్య కాదంబరీకృతి పరిఢవిల్లు.

శతావధాని

వేలూరి శివరామశాస్త్రి గారు . సూరవరం

14 . 7 . 1942

మీ కాదంబరి సమగ్రముగా ఆస్వాదించితిని. దాన మత్తు కలుగకపోఁగా సంతోషము కలిగినది. బాణుని కాదంబరీ సముద్రము నిఁక మన తెలుఁగువా రొక గ్రుక్కలోఁ గ్రోలఁ గలరు. ఇందులకు మిమ్ములను నేను శ్లాఘింప కూరకుండఁ జాలను.

కవికోకిల

జి. జాషువ గారు . వినుకొండ

20 . 4 . 1942

సంస్కృత వాఙ్మయమున కింపుసేయు మణిభూష యైన కాదంబరి నలఁతియలఁతి తెలుఁగుపలుకుల కులుకుల వెలువరించిన మీ ప్రతిభ స్తవనీయము. ప్రధానకథ నుచితములగు వర్ణ నములతో నాంధ్రీకరించి, తెలుఁగుయోష నలంకరించిన మీ యుపకృతి మరువరానిది.

గంగవంటి ధార, తీయని శయ్య, ముద్దారు నర్థపుష్టి గల్గి మీ కవిత ముచ్చట లూరుచున్నది.

అత్యంత జయశీలమై, మధువు లొలుకు మీ కలమునకు ధన్యవాదములు.

కవిభూషణ

రాయప్రోలు సుబ్బారావు గారు

సికింద్రాబాద

28 . 3 . 1942

బాణుఁడు నవరస తంత్ర ధు
రీణుఁడు చతురప్రసన్న రీతికలా పా
రీణుఁడు శుకలీలాముఖ
రీణముఁ గాదంబరిన్ వరించెను కృతికిన్

తరళాతితరళ పదములు
సరళాధిక సరళపంక్తి సంధులు, విరళా
విరళ రసోదయ వాచా
చరణఝళంఝళలు అతని సంస్కృత శయ్యల్

తెనుగుం బంగరు వాకిం
డ్లను కొంగులు విప్పి పఱచినాడవు, తన్మో
హన చిత్రాంబర లీలా
వను లానందమున మురిసిపడ గోపాలా!

ప్రభుత్వాంధ్రానువాదకులు

వెదురుమూడి వేంకటకృష్ణరావు గారు . తిరుపతి

27 . 5 . 1942

శ్రీ అడ్దేపల్లి నాగగోపాల కవివరేణ్యుల 'కాదంబరి' ని గాంచి పులకితగాత్రుఁడ నైతిని. ఒకపరి చదువ నారంభించినఁ బూర్తి యగువరకు గ్రంథమును విడువ మనసొప్పదు. ఇంత మృదు మధుర ద్రాక్షాపాకమున నొప్పు పద్యరూపక మగు కథ నే నిటీవల నెచ్చటను జదివినది లేదు. ఈ కవి యింకను బహు స్వతంత్ర కావ్యరచనాధురీణుఁడై వాఙ్మయ ప్రపంచమున 'ఆంధ్రబాణు' డను నమరయశమునుగాంచి చిరాయురారోగ్య సంపదల నలరారునట్లు శ్రీపరమేశ్వరుఁ డనుగ్రహించుగాక!

మంగిపూడి వేంకటశర్మ గారు . పిప్పర

29 . 10 . 1942

మీరు పంపిన కాదంబరీ సంగ్రహము చదివి ఆనందించినాను. సులభమై మృదువై సరసమైన మీ యీ గ్రంథము శైలి చూచిన వారెవరును అనువాద మింత యొప్పునే యని యరు దందక మానరు. ఇంత చిన్నతనమునందే యింతటి కవితాప్రజ్ఞ యలవడుట పూర్వపుణ్యఫలసంపద యనక తప్పదు. మీ రింకను ననేకకృతులు రచించి తెనుగుబాస నలంకరించి తెలుగుతల్లి నలరింతురుగాక !

కవిరాజు . శతావధాని

త్రిపురనేని రామస్వామిచౌదరి గారు . తెనాలి

26 . 2 . 1942

మీ రంపిన కాదంబరి కృతిని సాంగముగాఁ జదివి సంతోష పడితిని. శైలి చాల పేశలముగా నున్నది. దూరాన్వయములు క్లిష్టాన్వయములు లేక హృదయంగమమై యొప్పుచున్నది. ఇట్టి జాను తెనుఁగులో కృతులను వ్రాయువారు నేఁ డరుదుగ నుందురని తలంచుచుంటిని.

కవిసమ్రాట్

విశ్వనాథ సత్యనారాయణ గారు . బెజవాడ

19 . 4 . 1942

శ్రీ అద్దేపల్లి నాగగోపాలరావుగారు సుప్రసిద్ధ కవులు. సంపన్న గృహస్థులు. వీరు చేసెడి భాషాసేవ నిర్వ్యాజము.

సంస్కృతమునఁ గాదంబరియుఁ దెనుగునఁ గళాపూర్ణోదయమును గహనములు. వానిలోని కథ ప్రసన్నత సమకూరునట్లు వ్రాయుట దాని కదే మంచిపని. అందులోఁ గవిరచన మృదుమధురమై నాతికఠినమై ప్రపంచింపఁ జేయుట మరీ మేలు సేఁత.

నాగగోపాలరావు రచన మధురమైన దనుట నిర్వివాదము. కాదంబరిని ఇట్లు పఠితృ ప్రసన్న కథాకముగాఁ జేయుటకు వీరు ప్రశంసనీయులు.

ఉమర్ అలీషా గారు

పిఠాపురము

3. 6. 1942

బాణుని కాదంబరి పౌ
రాణికము మహాప్రబంధరాజము మఱి గీ
ర్వాణమున కలంకారము
తూణీరము వాణి సర్వతోముఖ మగుటన్

ఆ కాదంబరి తెలుఁగున
శ్రీకల్యాణప్రసిద్ధి సేకూర రస
ప్రాకటముగ రచియించెఁ ద
దాకృతి గోపాలరాయుఁ డార్యులు పొగడన్

ఇది రసోచిత దివ్య భవ్యోడితార్థ
భావములచేతఁ జెలగు ప్రబంధ మగుట
తెలుగువారికి నింపుసొంపులు ఘటించు
ప్రాతక్రొత్తలు కలఁబోయు పట్టులందు.

సాహిత్యవిద్యాప్రవీణ

బులుసు వేంకటరమణయ్యగారు . మద్రాసు

1 . 10 . 1952

సంస్కృత వాఙ్మయమున అంతే కాదు భారతీయ వాఙ్మయమునఁ గల గద్యకావ్యములలో 'కాదంబరి'కిఁ గల స్థానమున్నతము. తర్వాత వెలువడిన పెక్కు భాషలలోని పెక్కు గ్రంథములకు అయ్యది ఆధారమయినది. అందు స్పృశింపబడని వర్ణనలు లేవు, సూచింపఁబడని కథా చమత్కృతి లేదు. గమనింపని వాగ్వైదగ్ధ్యము లేదు. వాడఁబడని పదము లేదు. కావుననే 'బాణోచ్ఛిష్టం జగత్సర్వం' 'కాదంబరీ రసాస్వాదాదాహారోపి నరోచతే' అను నానుడులు వెలసినవి.

సుదీర్ఘమును పరమాద్భుతసన్నివేశ విలసితము నగు కథావస్తువును గ్రహించి బాణమహాకవి కాదంబరిలోని పూర్వభాగమును మాత్రము రచించి దివంగతుఁడాయెను. అతని గ్రంథభాగమునఁ గథాంశ మల్పము, వర్ణన లధికములు. తండ్రి మరణింపఁగా అన్ని విధముల నతనితోఁ దులతూఁగు పుత్రుఁడు భూషణభట్టు ఉత్తరభాగమును రచించి ఎట్టి యఱకొఱలు లేకుండ గ్రంథమును పూర్తిచేసి తండ్రి సంకల్పమును నెఱవేర్చెను. తండ్రికిఁగల ప్రతిభయుఁ, గవితాసామర్థ్యమును తనకు లేవని భూషణమహాకవి తెలిపినను, పాఠకులకు గ్రంథమంతయు నేకకర్తృకమైనట్లే స్ఫురించును.

ఈ గ్రంథము నెడఁగల గౌరవమున నృసింహకవి దీనిని సంస్కృతమున 'కాదంబరీ కల్యాణ' మను నాటకముగా వెలయించెను. వామనభట్టు కాదంబరిలోని రచనాపద్ధతిని, వర్ణనములను మేలుబంతులుగాఁ గైకొని బాణుని యడుగు జాడలలోనే 'వేమభూపాల చరిత్రము'ను రచించెను. శ్రీనాథాదులగు ఆంధ్రమహాకవులు శివరాత్రి మాహాత్మ్యాదులలో కాదంబరి ననుసరించియే కొన్ని వర్ణనలు సాగించిరి. సూరనార్యుని 'కళాపూర్ణోదయము'న కిది యాధారము.

మూలమునందలి యభిప్రాయములను, చమత్కృతులను తదనువాదములందును, అనుకరణములందును వ్యక్తపఱచుట మిక్కిలి కష్టము. ఇట్లు గద్యమును గద్యముగను, పద్యకావ్యమును పద్యకావ్యముగను అనువాద మొనర్చినపుడు పెల్లడికాని మూల భావములు వేఱొకరీతినున్న అనువాదములందు విశదములు కాకున్నవి. సంస్కృత శాకుంతలాదుల యాంధ్రానువాదము లీ విషయమునఁ దార్కాణలు.

తొలుతనుండియు సంస్కృత కావ్యములను అనగా గద్య పద్యరూపముల ద్వివిధములైనవానిని తెలుఁగున పద్యకావ్యములుగనే మార్చుట పరిపాటియైనది. ఇందులకు కేతన 'దశకుమారచరిత్ర', జక్కన 'విక్రమార్కచరిత్ర', వెంకటనాథుని 'పంచతంత్రము' మున్నగునవి ఉదాహరణములు. బాణుని కాదంబరియు నీ విధముననే బృహద్గ్రంథముగా ఆంధ్రీకరింపబడియున్నది. దాని నిదివఱకు శ్రీ వావిళ్ళ సంస్థవారు ప్రకటించియునున్నారు.

కాదంబరి యుద్గ్రంథ మగుటచే గీర్వాణవాణి యెడ నెక్కువ ఆదరము, అభినివేశము కలవారు కూడ దానిని పూర్తిగా జదువుట యరుదు ; విశ్వ విద్యాలయములలోని ఉత్తమ పరీక్షలకుఁగూడ అందలి యొక భాగము మాత్రము పాఠ్యభాగముగ నిర్ణయింపబడుచుండును. విద్యార్థులకయి జరిగిన గద్యానువాదములు కూడ పూర్వభాగ మాత్రమునకే కానవచ్చుచున్నవి. శ్రీ వావిళ్ళవారి పద్యకాదంబరియు ఇప్పు డలభ్యము. ఎక్కడనేని అది లభ్యమై యున్నను మూలముకంటెను రెండంతలు పెద్దదగు నా కావ్యమును జదివి, కథను గ్రహించు నోపిక యుండుట మిక్కిలి యరుదు.

ఈ యంశములను గమనించియే కాబోలు శ్రీ నాగగోపాలరావు గారు మున్నూరింటికిఁ దక్కువ సంఖ్యగల పద్యములలో కాదంబరీ కథను సులభముగను సంగ్రహముగను బ్రకటించి సంస్కృతాంధ్ర భాషా వాఙ్మయ నిష్ణాతల పొగడ్తలను పొందగలిగిరి. వివిధ విశ్వ విద్యాలయముల యామోదమును వడసి యీ గ్రంథము పఠనీయముగ నిర్ణయింపబడినది.

శ్రీ నాగగోపాలరావుగారి పద్య 'కాదంబరి' నవ్యసాహిత్యములో ఉన్నతస్థానము పొందఁదగినది. ఇయ్యది ప్రాచీన లాక్షణికమార్గము నతిక్రమింపక క్రొత్తపోకడలఁ బోవుచు, క్రొత్తపాతలకు మేళవింపు కలిగించుచు, భిన్నదృక్పథముల వారి యాదరామోదములను పొందుచు, సంగ్రహకావ్యములకు తలమానిక మనఁదగినది. పద్యరచనలో కృతికర్త కలము నిరాఘాటముగ సాగినది. పొల్లు పదములు లేక మధురభావములు వానియంత అవి

వచ్చి పడినట్లు ప్రవహించిన దీ కవితాధార. కథాసంవిధానమున కడ్డు కలుగనీయక ఆవశ్యకములని తోఁచిన వర్ణనలను మాత్ర మలంతిగాఁ గూర్చుచు, కాదంబరీ కథాసారమును కరతలామలకముగ నీ కృతి యందు నిరూపింపఁబడినది. ఒక చిన్న చేతి యద్దమునందు మహాగజము ప్రతిబింబించినట్లు మూల స్వరూపమంతయు నిందు వ్యక్తమగుచున్నది.

కథను సంగ్రహించి కూర్చుటలోని నేర్పునకు :— (పుట ౩౮)

'మదలేఖయు గాదంబరిఁ' – 'క్రమముగ నస్తమించె రవి' అను పద్యద్వయము నుదాహరించినఁ జాలును.

కిన్నర మిథునమును వెంటాడి, విసివి, వేసరిన రాజపుత్రు డెట్లు తనలో విచారించుచున్నాడో గమనింపుఁడు :— (పుట ౨౨)

'పట్టుకొన్న వీరి వచ్చునదేమిటి?' 'దక్షిణాశబట్టితరలిపోవుటతప్ప'

వర్ణనమునకు :— (పుట ౬౭)

'సురభిమాసమ్ము సనుదెంచె సుమచయమ్ము' అను వసంత వర్ణనము నుదాహరించినఁ జాలును.

సలక్షణ భాషలో నవ్యకృతులు రచించు నాధునిక కవివతంసులలో శ్రీ నాగగోపాలరావు గారు ముఖ్యులు. తెలుఁగువారికి బాణ కాదంబరీ రసాస్వాదనమును కలుగఁజేయుటకు ఈ పద్య 'కాదంబరి' పరమసాధనము.

*కిన్నెర. మద్రాసు

Recent Reviews

THE HINDU
March 20, 1960

KADAMBARI : by A. Naga Gopala Rao, Fourth Edn.

Extricated from the labyrinths of laboured and lengthy descriptions of Bana, the story of Kadambari is narrated in about 1,000 lines with admirable skill and simplicity. The volume of opinions which this book elicited speaks eloquently for its merit. The various Universities have done well by prescribing this as a text-book for the Inter and B. A. Examinations. The Printing and get-up are neat.

Dr. G. V. SITAPATI
May 8, 1960

I have read your Kadambari with great delight and I heartily congratulate you on your admirable success in translating the kernel of the original famous work of Bana in Sanskrit. Your Telugu verse exhibits your felicity of expression. You have, by the melody of your composition, justified the testimony of the foreign savants that Telugu is the Italian of the East.

BOOK NEWS
September, 1959

Kadambari is an excellent adaptation in Telugu verse of Bana's original in Sanskrit. The poems are of fine artistic quality and have been treated in a compact and lucid form. The author has practically ommitted the descriptive portions and condensed the work into about a thousand lines of poetry. The author does not eschew long-winded verse but he has kept it at a minimum and employed quick short lines with great effect. He has succeeded in retaining in his work the spirit of the illustrious original and this is indeed an achievement.

The young author is to be congratulated on his creditable performance. The get-up of the book is attractive.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

98

BCÍ

A0UA103B104

BC

SRINIVASA PRESS

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపత్రిక

పుస్తకం సంఖ్య	AOUA103B104
పుస్తకం పేరు	కాదంబరి
తారీఖు	31 December 2025
ముందు అట్ట	YES
వెనుక అట్ట	YES
మొత్తం పేజీలు	103
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	GBC!
లేని పేజీలు	NO
తయారు చేసినది	Bhargavi
పేజీలు విడదీసినది	Lakshmi
స్కాన్ చేసినది	C. Nageswari
పరీక్ష చేసినది	SARANYA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
సంస్థితి	good